RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:76 SATURDAY, AUGUST 15,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :76 శనివారం, ఆగష్టు 15 , 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అంబేడ్కర్, జ్యోతిబా పూలే స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలి: సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. మిగతా2లో

## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ 'టిమ్స్'.. 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి




- రూ.1,070 కోట్ల వ్యయంతో 1,082 పడకలతో నిర్మాణం
- మొదట 582 పడకలతో సేవలు
- అక్టోబర్‌కు పూర్తిస్థాయిలో అందుబాటు
- నిమ్స్ తరహాలో స్వయంప్రతిపత్తి హోదాతో కార్యకలాపాలు

## పెరుగుతున్న సన్నబియ్యం ధరలు..



రెండునెలల్లో రూ.800 క్వింటాకు పెరుగుదల

లక్ష మంది వినియోగదారుల పై భారం

జైశ్రీరాం రైస్‌కు డిమాండ్

తాజాగా ధాన్యం రేట్ రూ.4,355

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

సన్నబియ్యం ధరలు పెరుగుతున్నాయి. వినియోగదారులకు రైస్‌రేట్లు షాక్ ఇస్తున్నాయి.ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ సాధారణ సన్నరకాలతో పాటు అతి సన్నరకాలైన జైశ్రీరాం బియ్యం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. మిగతా2లో

## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి



- ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల పై ఆకునూరి మురళి ఆందోళన
- భారీ ఫీజులతో సామాన్య కుటుంబాల పై ఆర్థిక భారం
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచన
- ఫీజుల నియంత్రణ కోసం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడి

## సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!



- బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశాలు
- ఇటీవలే భారత్‌కు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి
- పశ్చిమాసియా భద్రతలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని వ్యాఖ్య

## నాకు, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకోవద్దు



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థుల పై చర్యలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిద్ధమైనందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సూర్యకాంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకూ, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకునేందుకు వారెవరని ప్రశ్నించారు. 2026 బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా చేర్చుకోవద్దంటూ రాష్ట్ర కౌన్సిల్స్‌ను బీసీఐ మిగతా2లో

## భారత్ పక్కన కొత్త ఉగ్రముప్పు.. బంగ్లాదేశ్‌లో అల్‌ఖైదా స్థావరాల పై ఐరాస హెచ్చరిక!



- ఉగ్ర సెల్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఏక్యూఐఎస్ యత్నాలు
- దక్షిణాసియాలో ఉగ్ర ముప్పు మరింత తీవ్రంగా మారిందని వెల్లడి
- బంగ్లాదేశ్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ల పై ఐరాస ఆందోళన
- పాక్-ఆఫ్ఘన్ ఉద్రిక్తతలు ఉగ్ర ముప్పును పెంచుతున్నాయని వెల్లడి

## గంజాయి ముఠాతో పోలీసుల చెట్టపట్టాల్..



- బాలానగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ముఠా పై ఈగల్ పోలీసుల దాడి
- పోలీసుల పై కుక్కలను ఉసిగొల్పి స్క్రూడ్రైవర్‌తో దాడి చేసిన నిందితులు
- నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు, 14.5 కిలోల గంజాయి స్వాధీనం

## స్మార్ట్ రేషన్ కార్డుల పై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు: ఎంపీ రఘునందన్ రావు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డుల పై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడం పై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


# అంబేడ్కర్, జ్యోతిబా పూలే స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలి: సీఎం రేవంత్ రెడ్డి

నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువుకోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇంతకాలం తర్వాత కూడా పూలేను ఆదర్శ పురుషుడిగా గుర్తిస్తున్నామంటే ఆయన ఆలోచనల గొప్పతనం అర్థమవుతోందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం జ్యోతిబా పూలే ఆలోచనలను కొనసాగిస్తోందని తెలిపారు. కుల నిర్మూలన, సామాజిక చైతన్యం సాధించాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పారదర్శకంగా అమలు చేస్తామని, ముందుగానే నిధులు అందించే విధానాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏ కళాశాలా అడ్డుకోలేని విధంగా చర్యలు చేపడుతున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని ఆయన స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నర్సింగ్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైఫండ్ ఇస్తున్నామని చెప్పారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కేవలం మార్కులు, డిగ్రీలు సరిపోవని, నైపుణ్యాలూ అవసరమని అన్నారు. గ్రూప్-1 నియామకాల్లో బీసీలకు పెద్ద సంఖ్యలో అవకాశాలు లభించాయని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. సిరాజ్, నిక్కజ్, దీప్తి వంటి క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎంత బాధ్యతగా ఆలోచిస్తారో, తానూ అంతే బాధ్యతగా ఆలోచిస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకొస్తే నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. సామాజిక చైతన్యంతో తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. మాదిగలు దశాబ్దాలుగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించామని చెప్పారు. దేశంలో బీసీ జనగణన చేపట్టడానికి ఎవరూ ధైర్యం చేయలేదని, బ్రిటిష్ పాలన తర్వాత తొలిసారిగా బీసీల లెక్క తేల్చామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలోనే కులగణన పూర్తి చేశామని తెలిపారు. కులగణనలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులు పాల్గొనకుండా వ్యతిరేకించారని ఆరోపించారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలు, అవకాశాలు కల్పించాలంటే వారి జనాభా లెక్కలు తెలియాలని, అందుకే కులగణన చేపట్టామని సీఎం వివరించారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళు_న్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలను గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలని, చెప్పులు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని చెప్పిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీసీలు చదువుకుని ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా? అని ప్రశ్నించారు. 'చదువు ఒక్కటే తలరాతలను మారుస్తుంది. చదువు ఒక్కటే పరిష్కారం. అదే మార్గం' అని సీఎం అన్నారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలపడానికి విద్యే మార్గమని పేర్కొన్నారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని, డాక్టర్లు,ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే బాధ్యత తనదేనన్నారు. 'మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలి' అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు 'బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది. పెజెష్కియాన్ పర్యటనకు మరో ప్రాధాన్యం ఉంది. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ పరిణామాల పై ఇరువురు నేతలు చర్చించారు. ఇరాన్ 2024లో బ్రిక్స్‌లో పూర్తిస్థాయి సభ్యత్వం పొందింది. అదే సమయంలో ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా కూటమిలో చేరాయి. 2025లో ఇండోనేషియా సభ్యత్వం పొందడంతో బ్రిక్స్ పూర్తిస్థాయి సభ్యుల సంఖ్య 11కి చేరింది. ఇటీవలే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ భారత్‌కు వచ్చారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడంలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని చెప్పారు. అవసరమైతే భారత్ చేపట్టే నిర్మాణాత్మక ప్రయత్నాలను స్వాగతిస్తామని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య భద్రతకు ఇరాన్ కట్టుబడి ఉంటుందని అరాఘ్చీ తెలిపారు. సైనిక పరిష్కారం కంటే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే మార్గమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత్ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# గంజాయి ముఠాతో పోలీసుల చెట్టపట్టాల్

ఈ ఘటనలో తెలంగాణ ఈగల్ పోలీసులు సినీ ఫక్కీలో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ముఠాతో స్థానిక పోలీసులకు దగ్గరి సంబంధాలు ఉన్నట్టు తేలడం సంచలనం రేపుతోంది. ఏపీలోని పాడేరుకు చెందిన ముగ్గురు అన్నదమ్ములు బాలానగర్‌ను కేంద్రంగా చేసుకుని గంజాయి దందా నడుపుతున్నారు. క్యాటరింగ్ ముసుగులో ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల నుంచి గంజాయి తెచ్చి వాట్సప్ ద్వారా విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో ఈగల్ పోలీసులు బుధవారం అర్ధరాత్రి నిందితుల ఇంటిపై దాడి చేశారు. పోలీసులను గమనించిన నిందితులు వారిపైకి కుక్కలను వదిలారు. ఈ దాడిలో ఓ కానిస్టేబుల్ గాయపడ్డారు. ఇంతలో కిరణ్ అనే నిందితుడు ఓ ఇన్‌స్పెక్టర్‌ను స్క్రూడ్రైవర్‌తో పొడిచి భవనాలపైకి దూకుతూ పారిపోయే ప్రయత్నం చేశాడు. మూడంతస్తుల అపార్ట్‌మెంట్‌పైకి ఎక్కి, సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. కిందకు దూకడంతో గాయపడిన అతడిని పోలీసులు పట్టుకుని ఆసుపత్రికి తరలించారు. అతడి భార్య హారికను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 14.5 కిలోల గంజాయి, ఒక ఎయిర్ గన్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో గంజాయి ముఠాతో బాలానగర్ ఠాణాకు చెందిన ఓ ఎస్సై, ఐదుగురు కానిస్టేబుళ్లకు సంబంధాలున్నట్లు తేలింది. ఈగల్ పోలీసుల దాడికి కొన్ని నిమిషాల ముందే ఓ కానిస్టేబుల్ నిందితుల ఇంటికి వచ్చి వెళ్లినట్లు గుర్తించారు. నిందితుల ఇంట్లో పోలీసులకు చెందిన వైర్‌లెస్ సెట్ పరికరం (మ్యాన్‌ప్యాక్) కూడా లభించడం కలకలం రేపుతోంది. ఈ ముఠాకు 200 మందికి పైగా కస్టమర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిలో 100 మందిని గుర్తించి అదుపులోకి తీసుకుని పరీక్షించగా వారిలో 72 మందికి పాజిటివ్ వచ్చిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన పై ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు: ఎంపీ రఘునందన్ రావు..

కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డు పై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు. మోదీ ఫొటో లేకపోవడం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90దలక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు. రేషన్ కార్డుల ముద్రణ ఖర్చులు, టెండర్ల వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. అదేవిధంగా, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పెంచిన రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా తెలంగాణలోని పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని.. బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. పేదల ఆహార భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని అన్నారు. అలాగే, రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## భారత్ పక్కన కొత్త ఉగ్రముఠాలు.. బంగ్లాదేశ్‌లో అల్‌ఖైదా స్థావరాల పై ఐరాస హెచ్చరిక!

బంగ్లాదేశ్‌ను అడ్డాగా మార్చుకుని ఉగ్రవాద కార్యకలాపాలను విస్తరించేందుకు అల్‌ఖైదా ప్రయత్నిస్తోందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. 'అల్‌ఖైదా ఇన్ ది ఇండియన్ సబ్‌కాంటినెంట్' (ఏక్యూఐఎస్) అక్కడ ఉగ్రవాద సెల్స్‌ను ఏర్పాటు చేసేందుకు చురుగ్గా కదులుతున్నట్లు వెల్లడించింది. దక్షిణాసియాలో ఉగ్ర ముప్పు మరింత తీవ్రంగా మారుతోందని పేర్కొంది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి సమర్పించిన 38వ నివేదికలో ఈ విషయాలను వెల్లడించింది. ఐసిస్, అల్‌ఖైదా తదితర ఉగ్ర సంస్థల పై పనిచేసే విశ్లేషణ, ఆంక్షల పర్యవేక్షణ బృందం ఈ నివేదికను రూపొందించింది. నివేదిక ప్రకారం.. ఏక్యూఐఎస్ గతంలో మాదిరిగా పెద్ద ఉగ్ర బృందాలపై ఆధారపడటం లేదు. చిన్నచిన్న, చెదురుమదురు సెల్స్‌తో పనిచేస్తోంది. లాజిస్టిక్స్, ఆర్థిక నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేసుకుంటోంది. ఈ విధానంతో ప్రాంతీయంగా తన కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. 2025 నవంబరులో ఢిల్లీలో జరిగిన ఎర్రకోట దాడికి ఏక్యూఐఎస్‌తో సంబంధం ఉన్నట్లు నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. బంగ్లాదేశ్‌ను ఉగ్ర నెట్‌వర్క్ నిర్మాణానికి స్థావరంగా మార్చుకునే ప్రయత్నాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిణామాల తర్వాత ఉగ్ర సంస్థలకు అనుకూల వాతావరణం ఏర్పడే అవకాశాల పై ఇప్పటికే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐరాస తాజా హెచ్చరిక ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణాసియాలో ఉగ్ర ముప్పు పెరగడానికి పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు కూడా కారణమవుతున్నాయని నివేదిక తెలిపింది. తాలిబన్ పాలనలో ఆఫ్ఘనిస్థాన్‌లో పలు ఉగ్ర సంస్థలు కార్యకలాపాలు సాగించడం పొరుగు దేశాలకు దీర్ఘకాలిక ముప్పుగా మారిందని హెచ్చరించింది.

## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ 'టిమ్స్'.. 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్) ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు. మొత్తం 1082 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో సేవలను ప్రారంభించనున్నారు. మిగిలిన 500 పడకలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, రోజూ 200 నుంచి 250 మంది వరకు రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ ఆసుపత్రి ప్రధానంగా నాలుగు కీలక విభాగాలకు కేంద్రంగా నిలవనుంది. కార్డియాక్ (గుండె సంబంధిత), నెఫ్రాలజీ-యూరాలజీ (మూత్రపిండాల సంబంధిత), అవయవ మార్పిడి, ట్రామా విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. వీటికి అనుబంధంగా మరో 37 విభాగాలు పనిచేస్తాయి. ఈ ఆస్పత్రికి నిమ్స్ తరహాలోనే స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు. దీంతో నిధులను సొంతంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, తొలి ఐదారేళ్ల పాటు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది. వాస్తవానికి, గత ఏడాది డిసెంబర్‌లో, ఆ తర్వాత ఉగాదికి ఈ ఆసుపత్రిని ప్రారంభించాలని భావించినా, పనులు పూర్తికాకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తికావడంతో ప్రభుత్వం దీనిని ప్రారంభించేందుకు సిద్ధమైంది.

## పెరుగుతున్న సన్నబియ్యం ధరలు..

రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ, అవి కొత్తబియ్యం కావడంతో అన్నం సరిగ్గా కావడంలేదని, కొంతమంది ఈ బియ్యాన్ని నిల్వ పెట్టుకొని అవి పాతపడేంతవరకు ప్రైవేటు షాపుల్లో బియ్యం కొనుగోలు చేస్తున్నారు. అలాంటి వారితో పాటు మహబూబాబాద్ జిల్లాలో రేషన్‌కార్డులు లేని సుమారు లక్ష మంది వరకు ఈ బియ్యాన్ని బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే పట్టణ ప్రాంతాల్లో అధికంగా, గ్రామీణ ప్రాంతాల్లో కొద్దిమంది అతిసన్న రకాలైన జైశ్రీరాం బియ్యం వినియోగిస్తున్నారు. వీరు కూడా రేషన్‌షాపుల్లో కాకుండా ప్రైవేటు షాపుల్లో బియ్యం కొనుగోలు చేస్తున్నారు. గత రెండు నెలల క్రితం సాధారణ సన్నరకాలైన ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ బియ్యం క్వింటాకు హోల్‌సేల్‌లో రూ.4,700 నుంచి రూ.4,800 వరకు ఉం డగా, తాజాగా ఈ రకం బియ్యం క్వింటాకు రూ.5,200 నుంచి రూ.5,500 వరకు పెరిగింది. అలాగే అతిసన్న రకాలైన జైశ్రీరాం బియ్యం గత రెండు నెలల క్రితం క్వింటాకు రూ.5,600 నుంచి రూ.5,800 ఉండగా, తాజాగా రూ.6100 నుంచి రూ.6200 లకు పెరిగింది. ఈ ధరలు కేవలం హోల్‌సేల్ మార్కెట్‌లోనివి రిటైల్ మార్కెట్లలో ఈ రేటుకు అదనంగా రూ.300 నుంచి రూ.500 కలుపుకొని ఉంటాయి.

## నాకు, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకోవద్దు

2026 బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా చేర్చుకోవద్దంటూ రాష్ట్ర కౌన్సిల్స్‌ను బీసీఐ ఆదేశించిన విషయం తెలిసిందే. యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడంపై విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఘటనపై విచారణ జరపాలని కూడా యూనివర్సిటీని కోరింది. ఈ నిర్ణయం పై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. చివరకు ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పరిణామాల పై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. బీసీఐ జోక్యం ఎంతమాత్రం అవసరం లేదని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేశారు. ఇది విద్యార్థులకు, తనకు మధ్య ఉన్న అంశమని స్పష్టం చేశారు. బీసీఐకి ఈ అంశంలో ఎలాంటి నిమిత్తం లేదని అన్నారు. విద్యార్థులకు నిరసన తెలిపే హక్కు ఉందని కూడా స్పష్టం చేశారు. బీసీఐ అనవసరంగా జోక్యం చేసుకుందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, ఆ ఆదేశాలను ఉపసంహరించుకున్నామని బీసీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను కోర్టు మరో రెండు వారాల పాటు వాయిదా వేసింది. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా చీఫ్ జస్టిస్‌ను ఆహ్వానించడం పై అభ్యంతరం చెబుతూ యూనివర్సిటీ అధికారులకు సుమారు 450 మంది లేఖ రాయడంతో వివాదం మొదలైంది. పేపర్ లీక్ పై ఛలో సంసద్ కార్యక్రమంలో విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో సుప్రీంకోర్టు తీరును తప్పుబట్టిన విద్యార్థులు ఈ లేఖను రాశారు.

## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పెంపు పై విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నాయని ఆరోపించారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఈ భారం పడుతోందని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియోలో ఆయన ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తారు. నాణ్యమైన విద్య అందక పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపలేని పరిస్థితి ఉందన్నారు. మరోవైపు ప్రైవేట్ స్కూళ్లలో భారీ ఫీజులతో కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందించలేకపోవడం బాధాకరమన్నారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణకు సరైన చట్టం లేకపోవడం వల్లే సమస్య మరింత తీవ్రమవుతోందని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టం కోసం తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆకునూరి మురళి తెలిపారు.

# బంజారా భవన్‌కు సిద్ధిపేటలో స్థలం కేటాయించాలి

**-త్వరలోనే చర్యలు తీసుకుంటామని గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి హామీ**

**నంగునూరు, ఆగస్టు 14(తెలంగాణ పత్రిక):**



సిద్ధిపేట పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని బంజారా సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, రాష్ట్ర కమిషనర్ సంతోష్ బీమ్ ను శుక్రవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. బంజారా సమాజానికి శాశ్వత భవనం నిర్మించేందుకు తక్షణమే స్థలం కేటాయించి, నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.రెండు కోట్ల నిధులు ప్రకటించిందన్నారు. మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు స్థలం కేటాయించకపోవడం బాధాకరమన్నారు. స్థలం కేటాయించాలని పలుమార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదని వివరించారు. సిద్ధిపేట పట్టణంలో వివిధ కుల సంఘాల భవనాల కోసం స్థలాలు కేటాయించిన విధంగానే బంజారా కుల సంఘానికి కూడా తగిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. బంజారా సమాజానికి ప్రత్యేకంగా భవనం లేకపోవడంతో ప్రతి సంవత్సరం నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు, తీజ్ ఉత్సవాలు, బంజారా సంప్రదాయ పండుగలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బంజారా సమాజం సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు, యువతకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమాలు నిర్వహించేందుకు బంజారా భవన్ ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. వినతి పత్రాన్ని పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, కమిషనర్ సంతోష్ బీమ్ సానుకూలంగా స్పందించారు. సిద్ధిపేట పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించేలా త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో బంజారా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు వినోద్ నాయక్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి తీవ్రంగా గాయాలు

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 14:**



ద్విచక్ర వాహనం అదుపు తప్పి తీవ్రంగా గాయపడ్డ యువకులు, ఒకరికి తల పగిలి బలమైన గాయం, ముక్కు పైన గాయం రక్త స్రావం.. వివరాల్లోకి వెళ్తే కన్నాయిగూడెం మండలం గుర్రేవుల గ్రామానికి చెందిన తెరంగారి రాజు 35 సంవత్సరాలు,తన సోదరుడు కలిసి ద్విచక్ర వాహనం పై డీజిల్ తీసుకురావడానికి వెళ్లి ,తిరిగి వస్తున్న క్రమంలో కన్నాయిగూడెం సమీపంలోని పోషమ్మ గుడి వద్దకు రాగానే నియంత్రణ కోల్పోయి అదుపుతప్పి రోడ్డు కిందకు పల్టీలు కొట్టారు,ఈ ఘటనలో రాజు కి తల పగిలి,ముక్కు మీద బొక్కకు బలంగా గాయం అవగా తీవ్ర రక్తస్రావం అయింది.స్థానికుల సహాయంతో 108 కి సంచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న ఏటూరునాగారం అంబులెన్స్ సిబ్బంది ఈఏంటి శివలింగంప్రసాద్, పైలట్ కోటి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి రక్త స్రావాన్ని అదుపు చేసి కావలసిన మందులు అందించి మెరుగైన వైద్యసేవల కొరకు ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యులకు వివరించి అడ్మిట్ చెయ్యడం జరిగింది.ఈ ఘటనలో బాధితుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించిన భద్రాద్రి జిల్లా పోలీసులు

**-8 మంది నిందితుల అరెస్ట్ ఒకరు అంతర్రాష్ట్ర**
**-నేరస్తుడు.. రూ.26 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 14**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసులను పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట, దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన వరుస చోరీ కేసులపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ కేసులకు సంబంధించి మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి సుమారు 150 గ్రాముల బరువున్న 6 బంగారు గొలుసులను, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు మొత్తం విలువ సుమారు రూ.26 లక్షలు ఉంటుందని తెలిపారు. ప్రధాన నిందితుడు సున్నం నాగేంద్రబాబు ఏ నాగేంద్ర తన సహచరులతో కలిసి రాత్రి వేళల్లో ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడేవాడని దర్యాప్తులో వెల్లడైంది. మహిళల మెడలోని బంగారు గొలుసులను ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో కట్ చేసి క్షణాల్లో అపహరించి, ద్విచక్ర వాహనాలపై అక్కడి నుంచి పరారయ్యేవారు. కొన్ని సందర్భాల్లో ముందుగానే ద్విచక్ర వాహనాలను చోరీ చేసి, వాటిని తదుపరి నేరాలకు ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను నిందితులు తమ వద్ద ఉంచుకోకుండా, ముఠాకు సహకరిస్తున్న మహిళల వద్ద దాచిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుల విచారణలో దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 10 కేసులకు సంబంధించి కీలక ఆధారాలు లభించాయి. ఈ ముఠాలో ప్రధాన నిందితుడైన సున్నం నాగేంద్రబాబు, వయస్సు 35 సంవత్సరాలు, ఉసిర్లగూడెం గ్రామం, అశ్వారావుపేట మండలానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఇతనిపై అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, బూర్గంపాడు, పాల్వంచ, భద్రాచలం, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 83 దొంగతనం కేసులు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇతనితో పాటు వల్లూరి శాంతరాజు ఏ రాజు, ఉకే భద్రం ఏ వీరభద్రం, బెత్తి కార్తిక్, ఊర లింగయ్య, బెత్తి ఆదిలక్ష్మి, కల్లూరి లావణ్య, అల్లం సారమ్మ ఏ సర్లమ్మలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో వల్లూరి శాంతరాజుపై 11 దొంగతనం కేసులు, ఊర లింగయ్యపై 12 దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ కేసుల్లో మరో నిందితుడైన తమ్మిశెట్టి బాలవీరస్వామి, వయస్సు 50 సంవత్సరాలు, మాధాల గ్రామం, ముప్పాళ్ల మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఇతను అంతర్రాష్ట్ర నేరస్తుడిగా గుర్తించామని, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పి తెలిపారు. దర్యాప్తులో భాగంగా పార్కలగండి, దమ్మపేట పరిధిలో వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని బంగారు నానుతాడు చోరీ చేసినట్లు, బూర్గంపాడు పరిధిలో ద్విచక్ర వాహనం చోరీ చేసినట్లు, పాల్వంచ రూరల్ పరిధిలో మరో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం చోరీ చేసిన వాహనాలను ఉపయోగించి బూర్గంపాడు, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ ప్రాంతాల్లో మహిళల మెడలోని బంగారు గొలుసులను చోరీ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాయిగూడెం కేసులో ప్రధాన నిందితుడి వద్ద నుంచి 24 గ్రాముల బంగారు చైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఇతర కేసుల్లో చోరీ చేసిన బంగారు ఆభరణాలను నిందితుల సహకారంతో వివిధ ప్రాంతాల్లో దాచిపెట్టినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వరుస చైన్ స్నాచింగ్ కేసులను సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఎస్పీ తెలిపారు. ఈ కేసుల ఛేదనలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐలు రాజేశ్ కుమార్, యయాతి రాజు, బాలస్వామినాథం, దేవ్ సింగ్, హెచ్‌సీ ప్రసాద్, పీసీలు వెంకట్,ధర్మారావు, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, బాలకృష్ణ, నరసింహారావు, డబ్ల్యూపీసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పశువుల సంచారాన్ని నియంత్రించాలి

**-మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన పంజా బాలరాజు**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రధాన రహదారులు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో పశువులు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్‌జీఎన్ ఉమెన్ రైట్స్ యాంటీ కరప్షన్ జిల్లా ఇన్‌చార్జి పంజా బాలరాజు అన్నారు. రోడ్లపై పశువులు అకస్మాత్తుగా వాహనాలకు అడ్డుగా రావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లేందుకు పంజా బాలరాజు ఆధ్వర్యంలో ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్లపై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పశువుల యజమానులకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రధాన రహదారులపై పశువులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. పశువుల కారణంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం ద్వారా వాహనదారులు, పాదచారులకు భద్రత కల్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాము, రాజయ్య, నాంపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన ర్యాలీ




**తానూర్:14ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

బామ్ని గ్రామంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ఎల్ వో) డ్రీమ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని ప్రతి బాలుడికి విద్య ఆరోగ్యం రక్షణ కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. పిల్లలను పాఠశాలలకు పంపించి వారి బంగారు భవిష్యత్తులో బాటలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్గంవార్ గణేష్, కార్యదర్శి రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్, ఉపాధ్యాయురాలు గీత, అంగన్వాడి టీచర్ గంగామణీ, డ్రీమ్స్ సంస్థ మండల ప్రతినిధి కాసా దత్తు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి




**తానూర్:14ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 125మంది పాఠశాల విద్యార్థులకు తానూర్ ఆలయ కమిటీ చైర్మన్ దొంతులపోశెట్టి శుక్రవారం స్పోర్ట్స్ టీషర్టు లు అందజేశారు. చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఎంఈఓ నరేందర్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్టులు అందజేసి వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తోడ్పాటునందించారాని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాచరణ్ ,ఉపాధ్యాయులు గణేష్, నాగలక్ష్మి,ఫరీదా, లక్ష్మి, రాములు, పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై రైతులకు అవగాహన

**ఆత్మకూర్, ఆగస్టు 14: (తెలంగాణ పత్రిక):**



మండలంలోని పెద్దాపురం, ఆత్మకూర్ గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. అధిక నీటి అవసరమున్న వరికి బదులుగా కంది, పెసర, మినుము, కొర్ర, జొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని అధికారులు సూచించారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ పంటల ఎంపికలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పొనుగోటి యాదగిరి, ఏఈఓలు ప్రవళిక, నరేష్, రైతులు పాల్గొన్నారు.

# కోటగిరి మైనారిటీ గురుకుల పాఠశాలలో క్రీడ పోటీలు

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 14.**



కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం నాడు అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ కాలిక్ తెలిపారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాములు పిఈటి పత్తి సాయికుమార్ ఎస్ఎల్పి అబ్దుల్ షఫీ పాఠశాల వార్డెన్ ఆయాజ్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ



ఆత్మకూరు, ఆగస్టు 14: (తెలంగాణ పత్రిక)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సముద్రాల విజేందర్ తండ్రి సముద్రాల మొగిలి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం సముద్రాల విజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మొగిలి మృతికి సంతాపం వ్యక్తం చేసిన చల్లా ధర్మారెడ్డి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేవూరి సుధాకర్ రెడ్డి, గండు రామకృష్ణ, నత్తి సుధాకర్, వంగాల భగవాన్ రెడ్డి, భాషాబోయిన పైడి, భాషాబోయిన సాగర్, పాపని రవీందర్ ,ఎర్ర తిరుపతిరెడ్డి, పూజారి రాము, కర్నేద మహేందర్ రెడ్డి, కుమారస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

ఇల్లంతకుంట, ఆగస్టు 14 తెలంగాణ పత్రిక

బిక్కవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఇల్లంతకుంట పోలీసులు సీజ్ చేశారు. పొత్తూర్ గ్రామ శివారులోని బిక్కవాగు నుండి రాత్రిపూట ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమాచారం అందడంతో ఎస్సై జి.లక్పతి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. పోత్తూర్ గ్రామానికి చెందిన సందని శ్రీనివాస్ ట్రాక్టర్ లో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నారు. పోలీసులు ట్రాక్టర్ ను సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేశారు.ఇసుక అక్రమ రవాణా, నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు

-కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన: ఎంఈఓ నరేందర్

తానూర్:14ఆగస్టు(తెలంగాణ పత్రిక)





మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఎంఈఓ నరేందర్ ప్రారంభించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని చిన్నతనం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మల్లన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగ చరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ,పోషకులు ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతోనే సమాజంలో సమగ్ర మార్పు

-ప్రతి ఉద్యమంలో మహిళల పాత్ర కీలకం
-తెలంగాణ రక్షణ సేనలో మహిళలకు సముచిత స్థానం
-తెలంగాణ రక్షణ సేన నాయకులు కూర సురేష్ పటేల్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 14



సమాజంలో సమగ్ర మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రక్షణ సేన నాయకులు కూర సురేష్ పటేల్ అన్నారు. రాజకీయ, సామాజిక రంగాల్లో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు సురేష్ మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యంతోనే ప్రజా ఉద్యమాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, మహిళల భద్రత, సామాజిక న్యాయం, బలహీన వర్గాల సంక్షేమం కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ నాయకత్వంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు పార్టీలో మహిళకు సముచిత స్థానం కల్పించి, రానున్న రోజుల్లో తగిన బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. ప్రజా సమస్యలపై చేపట్టే ఉద్యమాల్లో మహిళలను భాగస్వాములను చేస్తామన్నారు మహిళలు పార్టీలో చేరడం ద్వారా మహిళా శక్తి మరింత బలోపేతం అవుతుందని అన్ని విభాగాల్లో పార్టీని పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని ప్రజా సమస్యలపై మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని కూర సురేష్ పటేల్ అన్నారు

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో లోటుపాట్లకు తావివ్వొద్దు







-అధికారులు అప్రమత్తంగా బాధ్యతలు నిర్వర్తించాలి.
-జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 14:

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా, అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్ల పురోగతిపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది డ్యూటీ పాసులు, గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. మేడారం వనదేవతల ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, నూతన కలెక్టరేట్, పైలాన్, గట్టమ్మ ఆలయ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారంలో వనదేవతల దర్శనం, తులాబారం, పింఛన్ల పంపిణీ కార్యక్రమాలతో పాటు నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం, సభా ప్రాంగణంలో చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతపై పూర్తి అవగాహన ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం శివారులో దారుణ హత్య.. నిందితుల అరెస్ట్

మంగపేట, ఆగస్టు 14: (తెలంగాణ పత్రిక)



కమలాపురం గ్రామ శివారులోని పుల్లంశెట్టి శ్యామ్‌కుమార్ వ్యవసాయ భూమిలో పనిచేస్తున్న ముగ్గురి మధ్య జరిగిన వివాదం హత్యకు దారితీసింది. పూరెడుపల్లి గ్రామానికి చెందిన కొప్పుల నరసింహారావు, అతని భార్య కొప్పుల లక్ష్మి, గౌడిగొంది గూడెం గ్రామానికి చెందిన దాటి శేషుకుమార్ కలిసి గత నెల రోజులుగా వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో శేషుకుమార్, లక్ష్మితో అసభ్యంగా ప్రవర్తిస్తూ ఉండేవాడని, పలుమార్లు హెచ్చరించినా తన ప్రవర్తన మార్చుకోలేదని పోలీసులు తెలిపారు. ఈ నెల 12న రాత్రి సుమారు 10 గంటల సమయంలో లక్ష్మిని తన వద్దకు పంపాలని, తనతో పంపించాలంటూ శేషుకుమార్ నరసింహారావుతో గొడవకు దిగినట్లు పేర్కొన్నారు. దీంతో ఆగ్రహానికి గురైన నరసింహారావు, లక్ష్మి కలిసి గొడ్డలితో శేషుకుమార్‌పై దాడి చేయడంతో అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ంతరం హన్మకొండ వెళ్లేందుకు కమలాపురం శివారులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద బస్సు కోసం వేచి ఉన్న నరసింహారావు, లక్ష్మిని నమ్మదగిన సమాచారం మేరకు ఏటూరునాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. సూర్య ప్రకాష్, మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి తమ సిబ్బందితో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయపరమైన రిమాండ్‌కు తరలిం చారు. హత్య కేసును త్వరితగతిన ఛేదించిన ఏటూరు నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. సూర్య ప్రకాష్, మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి, వారి సిబ్బందిని ములుగు జిల్లా పోలీసులు అభినందించారు.

## నిరాధార ఫిర్యాదులు, తప్పుడు ప్రచారాన్ని ఉపేక్షించం

-అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో ఫిర్యాదు చేసిన బొబ్బిలి సత్యనారాయణకు లోకాయుక్త రూ.10 వేల జరిమానా
-తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవు
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధిఆగష్టు 14 ( తెలంగాణ పత్రిక )



అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షస్పష్టం చేశారు.సామాజిక కార్యకర్తగా చెప్పుకునే పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన బొబ్బిలి సత్యనారాయణ అధికారులను అనవసరంగా అప్రతిష్ఠపాలు చేసే విధంగా లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి రాఘవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏల్లమ్మ ఆలయ నిర్మాణానికి సరైన అనుమతులు లేవంటూ బొబ్బిలి సత్యనారాయణ 02.01.2023న లోకాయుక్త కు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ ఫిర్యాదుపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైన వివరాలతో కూడిన నివేదికను లోకాయుక్తకు సమర్పించినట్లు పేర్కొన్నారు. అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం, బొబ్బిలి సత్యనారాయణ దాఖలు చేసిన ఫిర్యాదు నిరాధారమైనది, వేధింపులకు ఉద్దేశించినదిగా లోకాయుక్త పేర్కొంటూ 22.12.2025న ఫిర్యాదును కొట్టివేసిందని కలెక్టర్ తెలిపారు.తప్పుడు, నిరాధార ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థ సమయంతో పాటు ప్రభుత్వ అధికారుల విలువైన సమయాన్ని కూడా వృథా చేసినందుకు తెలంగాణ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 13-ఏ కింద రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.లోకాయుక్త ఆదేశాల మేరకు రూ.10,000 జరిమానాను రెవెన్యూ రికవరీ చట్టం కింద బొబ్బిలి సత్యనారాయణ నుంచి వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిలో జమ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు ప్రజా సమస్యలపై వాస్తవాధారాలతో ఫిర్యాదులు చేయడాన్ని ప్రభుత్వం స్వాగతిస్తుందని, అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా ప్రభుత్వ అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో నిరాధార ఆరోపణలు చేయడం, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని జిల్లా కలెక్టర్ అన్నారు.అధికారులపై తప్పుడు వార్తలు, నిరాధార ఆరోపణలు వ్యాప్తి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ఎవరినీ ఉపేక్షించబోమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## సమగ్ర శిక్షలో వివిధ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

-ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తుల స్వీకరణ
-ఆగస్టు 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణకు అవకాశం
-జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 14 ( తెలంగాణ పత్రిక )

డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న నిర్దేశిత అర్హతలు, విద్యార్హతలు, ఇతర నిబంధనలు, షరతులు కలిగిన ఆసక్తి గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల నుంచి వివిధ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలోని కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ల పోస్టులకు, అలాగే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, ఎక్స్-ఆఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి, సమగ్ర శిక్ష కార్యాలయంలో ఫారిన్ సర్వీస్ నిబంధనలు, షరతుల ప్రకారం నిర్దేశిత కాలానికి డిప్యూటేషన్‌పై నియామకం కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, హైదరాబాద్ కార్యాలయంతో పాటు జిల్లా విద్యాశాఖా ధికారుల కార్యాలయాలు, ఎక్స్-ఆఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారులు, సమగ్ర శిక్ష కార్యాలయాల్లో అసిస్టెంట్ కోఆర్డినేటర్ల పోస్టులకు ఓ.డి. ప్రాతిపదికన నియామకం కోసం కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ల పోస్టులకు ఓ.డి. ప్రాతిపదికన నియామకం కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. అర్హత ప్రమాణాలు, విద్యార్హతలు, మార్గదర్శకాలు, నిబంధనలు, ఇతర పూర్తి వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ www.schooledu.telangana.gov.in , http://www.schooledu.telangana.స్త్రశీజ.అఅ లో పరిశీలించాలని సూచించారు.ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ ప్రక్రియ 08.08.2026నుంచి ప్రారంభమైందని, దరఖాస్తుల సమర్పణకు 17.08.2026 చివరి తేదీ అని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద తెలిపారు. అర్హత కలిగిన ఆసక్తి గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు.

# దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాల పంపిణీకి ప్రత్యేక నిర్ధారణ శిబిరం

**-ఆగస్టు 17న గోదావరిఖనిలోని ఆర్‌జీ-1 సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శిబిరం**
**-రామగుండం, పాలకుర్తి, అంతర్గాం ప్రాంతాల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,ప్రతినిధిఆగస్టు 14 ( తెలంగాణ పత్రిక )

రామగుండం నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు అందించేందుకు అలింకో సంస్థ సహకారంతో ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 17, 2026న ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు గోదావరిఖనిలోని ఆర్‌జీ-1 సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రామగుండం, పాలకుర్తి, అంతర్గాం ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు మాత్రమే ఈ శిబిరానికి హాజరుకావాలని సూచించారు.శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్‌చైర్, చంక కర్రలు, చేతి కర్రలు తదితర సహాయ ఉపకరణాలను అందించనున్నట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు కనీసం 80 శాతం శారీరక వైకల్యం కలిగి, కాళ్లకు తీవ్రమైన వైకల్యం ఉండి, చేతులు సాధారణంగా పనిచేసే దివ్యాంగులు అర్హులని పేర్కొన్నారు.బధిరులకు హియరింగ్






ఎయిడ్స్, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు తదితర సహాయ ఉపకరణాలను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇతర సహాయ ఉపకరణాలు పొందేందుకు కనీసం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు సదరం వైద్య ధ్రువీకరణ పత్రం లేదా జిల్లా మెడికల్ బోర్డు/అప్పీలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధ్రువీకరణ పత్రం, యూడీఐడీ కార్డు లేదా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న రసీదు, ఆధార్ కార్డు, ఇటీవల పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలకు మించకూడదని, దరఖాస్తుదారుల వయస్సు 16 సంవత్సరాల కంటే తక్కువ ఉండకూడదని తెలిపారు. వైకల్యం స్పష్టంగా కనిపించే ఫొటోలను కూడా తీసుకురావాలని సూచించారు.యూడీఐడీ కార్డు లేని దివ్యాంగులు (https://www.swavlambancard.gov.in/?utm_sourceRchatgpt.com) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, దరఖాస్తు రసీదును శిబిరానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.గత మూడు సంవత్సరాల్లో శాఖ ద్వారా ఇదే రకమైన సహాయ ఉపకరణాలు పొందిన వారికి ఈ శిబిరంలో ప్రాధాన్యత ఇవ్వబడదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. మరిన్ని వివరాలకు 9440852495, 9550796597 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి దాతల సహకారం అవసరం

**-ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి**
**-నాగరాజుపల్లి పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ**

నంగునూరు, ఆగస్టు 14(తెలంగాణ పత్రిక):

విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి గ్రామస్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ ముక్కెర లింగం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దాత దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డి అందజేసిన బూట్లు(షూస్) పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగుల వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ ముక్కెర లింగం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బండి రవళి ముఖ్య




అతిథులుగా హాజరై విద్యార్థులకు షూస్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కెర లింగం మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే ప్రతి సహాయం వారి చదువుపై సానుకూల ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా గ్రామస్థులు, దాతలు సహకరించాలని కోరారు. చిన్న వయసులోనే విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పాఠశాల పట్ల ఆసక్తిని పెంచుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బండి రవళి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం అందిస్తున్న దాతల సేవలను అభినందించారు. విద్యార్థులకు షూస్ అందించిన దాత దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డిను ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనుముల వీరేశం, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు సందేబోయిన శ్రీనివాస్, చెరువు శ్రీనివాస్, నాయకులు అనిల్, భరత్, శివ, విద్యార్థులు, తల్లిదండ్రులు మహేందర్, రమేశ్, మమత, శిరీష, రాధికతో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# ఫోరెన్సిక్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలి









**-రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాల మార్చురీలో మెరుగైన సదుపాయాలు**
**-4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సుల ఏర్పాటు.**
**-కొత్త డిసెక్షన్ టేబుళ్లు, లైటింగ్‌తో ఆధునీకరణ**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 14 ( తెలంగాణ పత్రిక )

రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం ద్వారా ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగంలో ప్రతి నెల సుమారు 30 మెడికో-లీగల్ పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని, ఇందులో పలు క్లిష్టమైన, సవాళ్లతో కూడిన కేసులు కూడా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఫోరెన్సిక్ వైద్యులు శాస్త్రీయ పద్ధతుల్లో, నిష్పక్షపాతంగా, సకాలంలో పోస్టుమార్టంలు నిర్వహిస్తూ పోలీసు శాఖ దర్యాప్తులో, న్యాయవ్యవస్థలో న్యాయం జరిగే ప్రక్రియలో కీలక సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సందర్భాల్లో, ముఖ్యంగా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో రాత్రి వేళల్లో కూడా పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా మెడికో-లీగల్ సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.మార్చురీలో సౌకర్యాలను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా పునరుద్ధరణ పనులు చేపట్టి, సరైన లైటింగ్‌తో పాటు ఇతర అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా, శాస్త్రీయంగా నిర్వహించేందుకు కొత్త డిసెక్షన్ టేబుళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మృతదేహాలను సురక్షితంగా, గౌరవప్రదంగా భద్రపరిచేందుకు 4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సులను మంజూరు చేసి మార్చురీకి అందజేసినట్లుతెలిపారు. ఈ అదనపు సదుపాయాలు మృతదేహాల గౌరవం, భద్రత, సంరక్షణను కాపాడటంతో పాటు పోస్టుమార్టం ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడతాయన్నారు. మెరుగైన మార్చురీ సదుపాయాలతో ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించేందుకు మరింత అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని తెలిపారు.ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం న్యాయ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నందున, శాస్త్రీయ పద్ధతులు, నిష్పక్షపాత విధానం, సకాలంలో సేవలందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మాడ్గులపల్లి లో తిరంగా ర్యాలీ



మాడుగులపల్లి// నల్గొండ //ఆగస్టు 14:(తెలంగాణ పత్రిక):-

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హరిగర్ తిరంగా ర్యాలీ మాడుగులపల్లి మండల కేంద్రం నుండి తిప్పర్తి మండల కేంద్రం వరకు ట్రాక్టర్ల ద్వారా ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు లక్ష్మీ నరసయ్య మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల అధ్యక్షులు ఇటికల జాన్ రెడ్డి మరియు తిప్పర్తి మండల అధ్యక్షులు వంగూరి రవి కిసాన్ మోర్చా రాష్ట్ర జిల్లా మండల పదాధికారులు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రక్తదానం చేసిన కాంగ్రెస్ నేత భీంరావు పాటిల్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)



శుక్రవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ రిమ్స్ ఆస్పత్రిలో భీంరావు పాటిల్ కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత డిసిసి ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీం రావు పాటిల్ మాట్లాడుతూ స్వతంత్రం కోసం ఎందరో ప్రాణా త్యాగాలు చేశారని, మనం ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తే స్వతంత్ర సమరయోధులకు గుర్తు చేసుకున్నట్టే అని అన్నారు, అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని తెలుసుకొని , ఒకరి రక్తం మరొకరి ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాటిల్ మమత రాణి, రాందాస్ పాటిల్, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు...

## కమలాపురం రామాలయంలో ఘనంగా తొలి శ్రావణ శుక్రవార పూజలు



మంగపేట, ఆగస్టు 14( తెలంగాణ పత్రిక )::

మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో తొలి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహించారు. శ్రావణ మాసం ప్రారంభం కావడంతో ఆలయంలో ఉదయం నుంచే ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంశీఆచార్యులు పర్యవేక్షణలో మహిళలతో ప్రత్యేక సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిష్టతో స్వామివారికి అర్చనలు చేసి, తమ సౌభాగ్యం, కుటుంబ క్షేమం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు, పూజలో పాల్గొన్న మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు మరియు ఆలయ నిర్వాహకులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరి పల్లి పందిళ్ళపల్లి చెరువుకు ఫీడల్ ఛానల్ ఏర్పాటు చేయాలి

-తెలంగాణ రాష్ట్ర జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 14:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో కి మెమోరండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాద్గారిపల్లి పందిళ్ళపల్లి చెరువు లో రోజు రోజుకు నీటిమట్టం తగ్గిపోతున్నాయి . దాని వలన చుట్టూ ప్రక్కల గ్రామాలు ఎటు 10 కిలోమీటర్ల దూరం వరకు భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతా ఉన్నాయని వారన్నారు దానితో పాటు ఇండ్లలో ఉన్న బోర్లు కూడా పొలాల్లో ఉన్న బోర్లు నీరు తగ్గడం వలన బోర్లు ఆగి ఆగి నీరు పోస్తున్నాయని వారు అన్నారు. యాదగిరిపెల్లి పందిళ్ళపల్లి చెరువుకు నాగర్జున సాగర్ ఎడమ కాలువకు గతంలో ఏడు కోట్ల తండా పక్కనుండి సాగునీరు వచ్చేటప్పుడు ఆ చెరువు నిండేదని ఇవ్వాళ ఆ ప్రాంతం మొత్తం రియల్ ఎస్టేట్ చేసి వ్యవసాయ భూములు మొత్తం ఇల్లు నిర్మించుకున్నారని రామచంద్ర గూడెం చైతన్య నగర్ రామ్ నగర్ తాళ్లగడ్డ ఈ వ్యవసాయ భూములు మొత్తం ఇండ్లుగా మారిపోయినాయి. ఇప్పుడు అక్కడ నుంచి నీరు వచ్చే పరిస్థితి లేదు కాబట్టి నేరుగా సాగర్ ఎడమకాల ద్వారా యాద్గారి పెల్లి పందిళ్ల పెల్లి చెరువుకు ఫీడల్ చానల్ ఏర్పాటు చేసి అన్ని చెరువులతోపాటు ఈ చెరువును కూడా నింపవలసిన అధికారుల పైన ఉందని వారన్నారు 20రోజుల క్రితం తాగునీరు కోసం పాలేరు చెరువు నింపుటకు క్రిందికి నీటిని తీసుకొని పోయినారు పీడల్ చానల్ లేకనే ఈ చెరువులోకి నీటిని వదలలేదు ముఖ్యముగా అధికారులు చొరవ తీసుకొని వస్తున్నటువంటి నీటి ఎదడిని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదిక పైన ఫీడల్ ఛానల్ వేసి చెరువు లో నీటిని నింపాలని లేనిపక్షంలో చెరువు కింద ఉన్నటువంటి రైతులను అదేవిధంగా చుట్టుపక్కల నుండి ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి యువజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. బస్కర్ల పరమేష్ ఆకారపులోకేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా యశ్వంత్, మట్టయ్య, రాములు, శ్రీనివాసు, లింగయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




కామారెడ్డి ,ఆగస్టు 14, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అట్రాసిటీస్ కేసుల నమోదు, దర్యాప్తు, బాధితులకు అందుతున్న పరిహారం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఇతర సహాయాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్, బాన్సువాడ డీఎస్పీ, ఎల్లారెడ్డి డీఎస్పీ, డీఎస్పీ డీసీఆర్బీ కామారెడ్డి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి పి. వెంకటేష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధికార, అనధికార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్మాల ప్రాజెక్టు కోసం సిపిఐ కట్టుబడి ఉంది

-ప్రాణం ఉన్నంతవరకు ఈ సమస్యపై పోరాటం కొనసాగిస్తాం

-సీపీఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 14






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ప్రాజెక్టును సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి శుక్రవారం రోజున సందర్శించారు ముందుగా ప్రాజెక్టు నిండుకుండల నిండి పరవళ్లు తొక్కుతున్న తరుణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంభీరావుపేట ముస్తాబాద్ మండలాలకు జీవనాడిగా ఉన్న నర్మాల ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని సీపీఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు నర్మాల ప్రాజెక్టు 1946 నుంచి 1951 మధ్య నిర్మాణం పూర్తైందని, 70 నుంచి 75 ఏళ్ల కాలంలో ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికతీత చేపట్టామని ప్రకటించినప్పటికీ, నర్మాల ప్రాజెక్టులో ఇప్పటికీ భారీగా పూడిక పేరుకుపోయిందని విమర్శించారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని అన్నారు. స్థానిక ప్రజలు, జేఏసీ, 'నర్మాల బచావో' ఉద్యమకారులు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని పేర్కొన్నారు 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ప్రస్తుతం పూడిక కారణంగా కేవలం 1.2 టీఎంసీలకే పరిమితమైందని తెలిపారు. ముస్తాబాద్, గంభీరావుపేట ప్రాంతాలు మెట్ట ప్రాంతాలు కావడంతో ఇక్కడి రైతులకు నర్మాల ప్రాజెక్టు వరప్రసాదంగా మారిందని అన్నారుఅప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం ప్రాజెక్టులో గేట్లు కూడా లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం మరింత తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు గతంలో సుమారు 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఈ ప్రాజెక్టు తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు నర్మాల ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని, అందుకోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించి సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. అవసరమైతే ప్రతినిధి బృందంతో కలిసి ముఖ్యమంత్రిని నేరుగా కలిసి సమస్యను వివరిస్తామని చెప్పారు కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ పనులను కూడా ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి, మిడ్ మానేరు, కొండపోచమ్మ వంటి ప్రాజెక్టులతో అనుసంధానం ద్వారా నర్మాల ప్రాజెక్టుకు శాశ్వతంగా నీటి సరఫరా జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు గోదావరి జలాలను నర్మాల ప్రాజెక్టుకు అనుసంధానం చేయడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు నర్మాల ప్రాజెక్టును కాపాడేందుకు సీపీఐ కంకణం కట్టుకుందని, ప్రాణం ఉన్నంత వరకు ఈ సమస్యపై పోరాటం కొనసాగిస్తామని చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామం, వార్డులో తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

-క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో తాగునీటి సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

-తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

-పెద్దపల్లి ఐడీఓసీలో తాగునీటి సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 14 ( తెలంగాణ పత్రిక )





జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామం, ప్రతి వార్డులో తాగునీటికి సంబంధించిన సమస్యలను గుర్తించాలని సూచించారు. గ్రామాలు, వార్డుల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన చర్యలకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు.

**తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి నాణ్యతలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, వార్డుల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.క్షేత్రస్థాయి పరిస్థితులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, తాగునీటికి సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్,మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, ఏఈ లు,సంబంధిత అధికారులు తదితరులు ,పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ ప్రముఖ వైద్యులు ప్లేట్స్ మరియు గ్లాసులు బహూకరణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 14 కరీంనగర్



కరీంనగర్ తిమ్మాపూర్ లోని మహాత్మా నగర్ రేపు జరగబోయే 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ఎల్ ఎం డి కాలనీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుకుంటున్న 105 మంది విద్యార్థిని విద్యార్థులకు నగరంలోని ఇద్దరు ప్రముఖ డాక్టర్లు డాక్టర్ రఘురామన్ మరియు డాక్టర్ శ్రీకాంత్ రామ్మోహన్ గార్లు ప్రతి ఒక్కరికి ఒక గ్లాసు ఒక ప్లేటు అందజేయడం జరిగినది ముందుగా డాక్టర్లు పాఠశాల ఆవరణలో అడుగుపెట్టగానే ప్రధానోపాధ్యాయులు, సహా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పిల్లలు వారికి ఘన స్వాగతం పలికినారు పాఠశాల ఆవరణలో ఇద్దరు డాక్టర్ల చేత నూరు వరాల మొక్కలను నాటించడం జరిగింది ఇద్దరు డాక్టర్లు కలిసి పాఠశాల చుట్టూ తిరిగి పాఠశాల పరిశుభ్రత పరిసరాలు చాలా బాగున్నాయి అని కొనియాడారు ఇంత అద్భుతమైన కార్యక్రమంఈ పాఠశాలలో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన జి అశోక్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సహా ఉపాధ్యాయులు, పాఠశాల సముదాయంలో విధులు నిర్వహిస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ మరియు పిల్లలు పాల్గొని ప్రోగ్రాముసు విజయవంతం చేసినారు

# శక్తి టెంపుల్‌లో ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి సేవా కార్యక్రమం

-భక్తులకు నైవేద్య ప్రసాదాల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14, తెలంగాణ పత్రిక



మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శక్తి టెంపుల్‌లో మహాలక్ష్మి మాత, దుర్గామాత, సరస్వతి మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జిలేబీ, అరటిపండ్లు, ఉడకబెట్టిన పెసర్లు తదితర నైవేద్యాలను సమర్పించారు.అనంతరం అమ్మవార్లకు సమర్పించిన నైవేద్య ప్రసాదాలను ఆలయానికి వచ్చిన భక్తులు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. భక్తి భావంతో నిర్వహిస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, శాన్విక రెడ్డి, నాగరాజు, కొనుకేటి తిరుపతి, సాయికుమార్, శైలజ రెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను. పెట్టడమే కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు

**ఓదెల ఆగస్టు 14 తెలంగాణ పత్రిక**

చెట్లు పెట్టడమే కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత అని సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల గ్రామంలో స్మశాన వాటికలో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి ఆధ్వర్యంలో చెట్లను నాటారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ సతీష్ కనికి రెడ్డి హాజరై చెట్లను నాటారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ కనకిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న కృషి ఈ గ్రామానికే కాదు ఈ మండలానికి ఎంతో పేరు వస్తుందని సదాశివ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక నేత్ర అవయవ శరీర దానాలతో పాటు పర్యావరణ పరిరక్షణ సంబంధించిన చెట్టు నాటడం గాని ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు విస్తర్లు




నివారణకు మాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను వాడకూడదని సమాజాహిత కార్యక్రమాలు చేస్తూ అనేక సేవా కార్యక్రమాలను చేసుకుంటూ ప్రజలను చైతన్య చేస్తూ ముందుకు వెళ్తున్న సదాశివ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఓదెల ప్రభుత్వ పాఠశాల నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు

**ఈ సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మచారి మాట్లాడుతూ**

చెట్లను నాటడమే కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత అని స్మశాన వాటిక చుట్టూ పడారి గోడ నిర్మించాలని పడారి గోడ నిర్మించడం వల్ల మనం నాటిన చెట్లకు రక్షణగా ఉంటూ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని సర్పంచ్ సతీష్ కనికి రెడ్డిని కోరారు తప్పకుండా పడారి గోడ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ వేణు క్యాతం మల్లేష్ డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# హెచ్ పి గ్యాస్ వినియోగదారులుకు ఈ-కేవైసికి నేడే చివరి అవకాశం

**-డిస్ట్రిబ్యూటర్ సాయబు గారి దేవదాస్ గౌడ్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 13**

కేంద్ర ప్రభుత్వ రంగ ఎల్పిజి సరఫరా కంపెనీ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ఇ-కేవైసీని పూర్తి చేయడం తప్పనిసరి అని పేర్కొంటూ నోటీసులు జారీ చేసిన నేపథ్యం లో హెచ్ పి గ్యాస్ వాడుతున్న వారు ఈ కేవైసీ చేయని వినియోగదారులు అందరూ కూడా నేడు ఇ-కేవైసీని పూర్తి చేయాలని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మండల డిస్టిబ్యూటర్ సాయబు గారి దేవదాస్ గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ , ఎల్పిజి సరఫరాకు సంబంధించిన ఇ-కెవైసి ప్రక్రియకు నేడే చివరి అవకాశమని వినియోగదారులు గమనించి సంబంధించిన ప్రక్రియ




పూర్తి చేసుకోవాలని కోరారు గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్న వ్యక్తి అందుబాటులో లేకపోయినా ఒకవేళ




మరణించిన వారి కుటుంబ సభ్యులపై పేరు మార్పించడం జరుగుతుంది ఈకేవైసీ కోసం మా కార్యాలయంను సంప్రదించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలి ఆయన తెలిపారు

# రక్తదాతలు నిజమైన హీరోలు

**-రక్తదానం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడవచ్చు.**

**-డాక్టర్ తుకారాం రాథోడ్ డి ఎం హెచ్ ఓ.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 14**

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే రక్తదాతలు నిజమైన హీరోలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో లీగల్ సర్వీసెస్ అథారిటీ, భద్రాద్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి ఇచ్చే రక్తం మరొక వ్యక్తికి ప్రాణదానం చేయగలదని అన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం, అత్యవసర వైద్య పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందుబాటులో లేకపోతే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు మరియు తీవ్రమైన రక్తస్రావం జరిగే సందర్భాల్లో తక్షణమే రక్తం అవసరమవుతుందని, అలాంటి సమయంలో రక్తదాతలు ముందుకు రావడం ఎంతో కీలకమని తెలిపారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని, ఒక మనిషి నుంచి మరొక మనిషికి రక్తదానం ద్వారానే రక్తాన్ని అందించగలమని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విలువైన సేవ చేయవచ్చని, యువత రక్తదానంపై అవగాహన పెంచుకొని స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని డీఎంహెచ్ఓ పిలుపునిచ్చారు. “రక్తదానం చేయండి -- ప్రాణాలను కాపాడండి”



అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఫ్రైడే--డ్రై డే కార్యక్రమంపై ఆకస్మిక తనిఖీ రక్తదాన శిబిరం అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సఫాయి బస్తీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు నిర్వహిస్తున్న ఫ్రైడే--డ్రై డే కార్యక్రమం అమలును పరిశీలించారు. బస్తీలో నీటి నిల్వలు, పరిసరాల పరిశుభ్రత, దోమల వృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను పరిశీలించి, ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, దోమల నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజల భాగస్వామ్యంతో దోమల పెరుగుదలను నియంత్రించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది నిరంతరం పర్యటిస్తూ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. సాధారణ కాన్పులను పెంచాలని, ఈ డి డి ప్రకారం గర్భిణీ స్త్రీలను హాస్పిటల్లో కాన్పు అయ్యే విధంగా ప్రోత్సహించాలని వారిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని ఐ రిస్క్ గర్భిణీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు దాటిన అందరికీ స్క్రీనింగ్ నిర్వహించాలని బిపి, షుగర్ , వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా నెల నెల మందులు అందించవలెనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్, డాక్టర్ సీతారాం, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ సురేందర్ , యు పి హెచ్ సి సఫాయి బస్తీ సిబ్బంది శ్రీనివాస్, జగదీష్ , శారద విజయలక్ష్మి , సంగీత, సుమంత్ పావని , ఆరోగ్య సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

## గౌడ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

**-తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల మల్లేష్ గౌడ్**



**కట్టంగూర్, ఆగస్టు 14:**

ట్యాంక్‌బండ్‌పై ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ చేపట్టడం శుభపరిణామమని, అయితే అదే సందర్భంలో గౌడ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండాల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లు రవీంద్రభారతి, లస్కర్ గూడ సభలలో ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన, అలాగే కాళ్లు, చేతులు కోల్పోయి వికలాంగులుగా మారిన గౌడ వృత్తిదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 17 కోట్ల పరిహారాన్ని సర్వాయి పాపన్న జయంతి రోజే తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో కోకాపేట్‌లో రూ. 5 కోట్లతో శంకుస్థాపన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భవన నిర్మాణానికి మరో రూ. 10 కోట్లు మంజూరు చేస్తూ వెంటనే జీవో జారీ చేయాలని , జయంతి మరుసటి రోజు నుంచే పనులు ప్రారంభించాలని మల్లేష్ గౌడ్ అన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు తగిన నిధులు మంజూరు చేసి, కల్లుగీత కార్మికులకు, గౌడ మహిళలకు యువతకు ఆర్థిక సాయం అందేలా చూడాలని, గీత కార్మికుల భద్రత కోసం కంఠం మహేశ్వర కవచం (సేఫ్టీ మోకులు) 2 లక్షల మోపెడ్ వాహనాలను ఉచితంగా పంపిణీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా వైన్ షాపుల కేటాయింపులో గౌడ సామాజిక వర్గానికి 25% వాటాను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల వేదికగా అధికారికంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అయిటిపాములలో తిరంగా యాత్ర



**కట్టంగూర్, ఆగస్టు 14:**

బీజేపి పిలుపులో భాగంగా మండలంలోని అయిటిపాముల గ్రామంలో శుక్రవారం తిరంగా యాత్ర ను ఘనంగా నిర్వహిం చారు. చేతుల్లో మువ్వన్నెల జాతీయ జెండాలు ధరించి నాయకులు, కార్యకర్తలు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుల భారత్ మాతాకీ జై నినాదాలతో గ్రామం మారుమోగింది. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడం, జాతీయ సమైక్యతను చాటిచెప్పడమే లక్ష్యంగా ఈ యాత్రను చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్, నల్గొండ జిల్లా బీజేపీ కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కోమటి నర్సింహ, బిజెపి నాయకులు బత్తిని నాగరాజుగౌడ్, జూలూరి నాగరాజు, పబ్బు వినయ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 17న మండల స్థాయి ప్రజావాణి

**-ఎంపీడీఓ గంట అంజన్ రెడ్డి**

**కట్టంగూర్,ఆగస్టు 14 :**

గ్రామస్థాయిలో నిలకున్న ప్రజా సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంట అంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఒక ప్రతి సోమవారం కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## 80 వ స్వాతంత్ర్య దినో త్సవంలో పౌరులబాధ్య తలు ఏమిటీ ఉమాశేషారావు




కామారెడ్డి ,ఆగస్టు 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

స్వాతంత్ర దినోత్సవం అంటే కేవలం పరాయిపాలన నుంచి విముక్తి కాదు దేశం పట్ల మన కార్తవ్యాల ను గుర్తు చేసే రోజు.కొన్ని వేల మంది ప్రాణ త్యాగాలు,పరోక్షంగా లక్షల ప్రాణ త్యాగాల ఫలితం ఈ స్వాతంత్ర్యం,దీన్ని సాధించడం ఒక గొప్ప విజయం అయితే స్వాతంత్ర్య లక్ష్యాలు చేరుకోవడం కోసం భారతీయులు రాజకీయాల కు అతీతంగా పని చెయ్యాలి.ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఎదుగుతుంది సాంకేతిక పరిజ్ఞానం,అంతరిక్ష పరిశోధన డిజిటల్ సేవలు విద్య వైద్యం వంటి రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధిస్తుంది అదే సమయంలో నిరుద్యోగం,పార్యవరణం కాలుష్యం అవినీతి,స్త్రీల పై హత్యలు ,మత కుల బేధాలు,సైబర్ క్రైమ్ తీవ్ర స్థాయి లో పెరుగుతుందివిద్యార్థులు జ్ఞానం,నైపుణ్యం ,నైతిక విలువల సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా ఎదుగాలి.ప్రస్తుతం డిజిటల్ యుగంలో సమాచారాన్ని క్రోడీకరించి దుష్ప్రచారలు నమ్మకుండా ద్వేషాపురిత వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయరాదు దూర అలవాట్లకు దూరంగా ఉండాలి.గంజాయి మత్తు పాదార్థాలకు దూరంగా ఉండరాదుయువత ఉద్యోగం కోసం చదవ కుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని పది మందికి ఉద్యోగాలు కల్పించాలి.వ్యవసాయం, సాంకేతికత వ్యాపారం పరిశోధన వంటి రంగాల్లో కొత్త ఆలోచన ల కు శ్రీకారం చుట్టాలి. సోషల్ మీడియాను బాధ్యత విధంగా ఉపయోగించాలి.వాతావరణం మార్పు6 నీటి కొరత కాలుష్యం అడువు ల నష్టం సమస్యలు భవిష్యత్తు తరాలకు పెద్ద సవాళ్ళగా మారుతున్నాయి.ప్రతివిద్యార్థి,ప్రతి యువకుడు పర్యావరణ పరిరక్షణకుకట్టుబడిఉండాలినీతినవృధాచేయకపోవడం,ప్లాస్టిక్వినియోగాన్నిఆదాచేయడం లాంటిచిన్నచిన్నచర్యలనుఅనుసరించడం వంటివాటితో ముఖ్యమైనమార్పులుతీసుకరావచ్చుసామాజిక ఐక్యత దేశ బలానికి మూలం అనేక బాషలు, మ తాలు,కులాలు ప్రాంతాలుసంస్కృతులతోకూడీనవిశాలమైన దేశం ఈ వైవిద్యమే మన బలం కాబట్టి కులం,మతం ప్రాంతం బాషా పేరుతో మన ద్వేషాలు పెరగకుండాయువత అప్రమత్తంగా ఉండాలి.నేను నాది కంటే మనం అనే సామా జికభావనవృద్ధిచెందాలి. ఇతరులహక్కులనుగౌరవించడం, బడుగు బలహీన వర్గాల కు చేయూత ఇవ్వాలి.మతానికి అన్న మానవత్వం కు ప్రాధన్య త ఇవ్వాలి.

## జిల్లా నోడల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేసిన డీజే

కామారెడ్డి ,ఆగస్టు 14, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయని మోడల్ ఆఫీసర్ గారికి దృష్టికి తీసుకు వెళ్ళామని అన్నారు అలాగే కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల విద్యార్థులకు సరిగ్గా కూర్చోని చదువుకోవడానికి బెంచీలు లేవు గ్రౌండ్ ఉన్నప్పటికీ వర్షం పడ్డప్పుడు వాటర్ నిలుస్తున్నాయి అలాగే కొన్ని కొన్ని కళాశాలలో మౌలిక వసతులు సరిగ్గా లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని నోడల్ ఆఫీసర్ గారికి దృష్టికి తీసుకువెళ్లారు అలాగే దీనిపైన వెంటనే నోడల్ ఆఫీసర్ గారు స్పందించి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు లేనియెడల జిల్లా కేంద్రంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# చాక్పీస్ పై 2.6 సెంటీమీటర్ల జాతీయ జెండాను చెక్కిన సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్

ఓదెల ఆగస్టు 14 తెలంగాణ పత్రిక

80వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చాక్పీస్ పై 2.6 సెంటీమీటర్ల ఎత్తు ఒక సెంటీమీటర్ వెడల్పు ఉన్నటువంటి జాతీయ జెండాను చెక్కిన సూక్ష్మ కళాకారుడు ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన చిత్రకళ ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ 80వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చాక్పీస్ పై 2.6 సెంటీమీటర్ల ఎత్తు ఒక మీటర్ వెడల్పు ఉన్నటువంటి జాతీయ జెండాను సుమారు మూడు గంటల పాటు శ్రమించి తయారు చేశారు అంతేకాకుండా 6 మీటర్ల ఎత్తు నాలుగు మీటర్ల వెడల్పు ఉన్నటువంటి హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆంగ్ల అక్షరాలను చెక్కి అబ్బుర పరిచారు అదేవిధంగా 1.5 సెంటీమీటర్ల ఎత్తున అటువంటి నాలుగు జాతీయ పథకాలను మరియు ఐ లవ్ యు ఇండియా అనే అక్షరాలను సుమారు గంటలపాటు శ్రమించి గుండు పిన్ను సాయంతో సిల్వర్ రింగ్ హార్ట్ ద్వారా తయారుచేసి ప్రజలకు 80 స్వతంత్ర దినోత్సవ శు




భాకాంక్షలు తెలిపారు అంతేకాకుండా గతంలో ప్రపంచంలోనే అతి చిన్న జాతీయ పతాకాన్ని నాలుగు మిల్లీమీటర్ల ఎత్తుతో చెక్కి క్రీడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించాడు అదేవిధంగా బియ్యం గింజ పై భారత జాతీయ గీత జనగణమన జాతీయ గేయం వందేమాతరం అక్షరాలను రాసి వివిధ ప్రపంచాన్ని రికార్డులను సొంతం చేసుకున్న మైక్రో ఆర్ట్ లో సూక్ష్మ ప్రతిభను కనబరిచిన సూక్ష్మ



కళాకారుడు ఆడపు రజనీకాంత్ ను పలువురు అభినందించారు

# ముస్తఫానగర్ లో నిండు గర్భిణి ఆత్మహత్య

**-వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నట్టు ఆరోపణ**

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక ఆగస్టు 14

గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ లో గర్భిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. బాధితురాలి అన్న అలకుంట శ్రీకాంత్ (32), తండ్రి ఎల్లయ్య గంభీరావుపేట మండల కేంద్రంలోని వడ్డార కులానికి చెందిన వారు ఆయన ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, తన సోదరి బొంతల రమ్యను 2021 సంవత్సరంలో ముస్తఫానగర్ గ్రామానికి చెందిన బొంతల సురేష్ (ఏ1), తండ్రి హన్మండ్లు,తో వివాహం చేశారు. వారికి ఒక సంతానం ఉంది. ప్రస్తుతం రమ్య తొమ్మిది నెలల గర్భిణిగా ఉన్నట్లు తెలిపాడు ఇటీవల కొన్ని రోజులుగా సురేష్, మౌనిక (ఏ2) అనే యువతితో తరచూ మాట్లాడుతున్నాడని కుటుంబ సభ్యులు గమనించారు. ఈ విషయంపై పెద్దల సమక్షంలో ప్రశ్నించగా, ఇకపై ఆమెతో సంబంధాలు పెట్టుకోనని సురేష్ హామీ ఇచ్చినట్లు



తెలిపారు. అయితే ఆ తరువాత కూడా ఈ వ్యవహారం కొనసాగుతూ ఉండడంతో, రమ్యను మానసికంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు ఇద్దరు నిందితులు కలిసి “నీవు చనిపోతే మేమిద్దరం కలిసి జీవిస్తాం” అంటూ బాధితురాలిని మానసికంగా హింసించారని, దీనివల్ల ఆమె తీవ్ర ఆవేదనకు గురైనట్లు మృతురాలి అన్న శ్రీకాంత్ తెలిపాడు. ఆగస్టు 13న మధ్యాహ్నం సమయంలో రమ్య తన అన్నకు ఫోన్ చేసి, భర్తతో గొడవ జరిగిందని, తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపిందని పేర్కొన్నారు అదే రోజు సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో, రమ్య ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందిందని ఫిర్యాదుదారు తెలిపారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో నిందితులపై చర్యలు తీసుకునే దిశగా విచారణ కొనసాగుతుందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

# బీసీఎం ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-కొదురుపాక పాఠశాలకు వైరాగ్యం దంపతుల చేయూత**

**-150 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు బీసీఎం ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వైరాగ్యం రాజలింగం--రీటా బహదూర్ షా దంపతులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొదురుపాక సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్ అన్నారు. శుక్రవారం కొదురుపాక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బీసీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన క్రీడా దుస్తులను సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు కలిసి విద్యార్థులకు అందజేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొదురుపాక గ్రామానికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు



డాక్టర్ వైరాగ్యం రాజలింగం, రీటా బహదూర్ షా దంపతులు గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించి అందించడంతో పాటు బెంచీలు, ఇతర అవసరమైన సామగ్రిని కూడా అందించారని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి సేవ చేయడం అభినందనీయమని అన్నారు. తాజాగా పాఠశాల తరపున కోరిన వెంటనే 150 మంది విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం క్రీడా దుస్తులు అందించడం పట్ల సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు




విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు విద్య, క్రీడల పట్ల ఆసక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి బీసీఎం ట్రస్ట్ అందిస్తున్న సహకారం మరువలేనిదని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు వస్తున్న దాతలు, సేవా సంస్థలను గ్రామ ప్రజలు అభినందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీఎం ట్రస్ట్ సెక్రటరీ రాఘవరావు, కత్తెరపాక సుధాకర్, ఎంపీటీసీ బండి శ్రీనివాస్, వార్డు సభ్యులు అన్నాళదాసు లక్ష్మీనారాయణ, నాగుల వంశీ, వర్మ, బాలాగోని అనిల్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశేష సామాజిక సేవలు సాదుల నరేందర్‌కు ‘బెస్ట్ ఫోటోగ్రాఫర్’ అవార్డు

నంగునూరు, ఆగస్టు 14(తెలంగాణ పత్రిక):

ఫోటోగ్రఫీ వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తున్న సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రఫీ వృత్తి నిపుణుడు సాదుల నరేందర్ కు ప్రతిష్ఠాత్మక ‘బెస్ట్ ఫోటోగ్రాఫర్’ అవార్డు లభించింది. సోషల్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వృత్తి నిపుణుల సేవలను పరిశీలించిన అనంతరం అర్హులైన వారిని అవార్డులకు ఎంపిక చేశారు. హైదరాబాద్ కోఠిలోని సరస్వతి పరిషత్లో నిర్వహించిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ డా.




కోప్పుల విజయ్ కుమార్ చేతుల మీదుగా సాదుల నరేందర్‌కు ‘బెస్ట్ ఫోటోగ్రాఫర్’ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఫోటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతూనే సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తూ, సమాజంలోని వివిధ వర్గాలకు సేవలందిస్తున్న సాదుల నరేందర్ కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న సాదుల నరేందర్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించిన సోషల్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఫోటోగ్రఫీ రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొంటానని తెలిపారు.

# రైతులకు ప్యాక్స్ లు వెన్నుదన్నుగా నిలవాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

ఇల్లంతకుంట, ఆగస్టు 14 తెలంగాణ పత్రిక





ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట ప్యాక్స్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గా ఊట్కూరి వెంకట రమణారెడ్డి, వైస్ చైర్మన్ గా యాస తిరుపతి ప్రమాణం చేశారు. డైరెక్టర్లుగా సొల్లు కవిత, ఉప్పుల సంజీవరెడ్డి, సింగిరెడ్డి లక్ష్మి, కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోనేటి నర్సయ్య, ముక్కిస ఎల్లారెడ్డి, గుండా వెంకటేశం, ఎలుక అనిల్ కుమార్, ఏలేటి మాధవరెడ్డి, జాప బాల్ రెడ్డి, ఒగ్గు రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించడమే పాలకవర్గాల ప్రధాన బాధ్యత అని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, సన్న బియ్యం పంపిణీ, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు ప్యాక్స్ ల ద్వారానే రైతులకు అందుతున్నాయని తెలిపారు. పారదర్శకంగా వ్యవహరించి సంఘాన్ని ఆదర్శంగా నిలబెట్టాలి. అవినీతికి తావు లేకుండా రైతు సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించాలి. సహకార సంఘాలు రాజకీయాలకు అతీతం గా పనిచేసినప్పుడే లక్ష్యం నెరవేరుతుంది" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.నూతన పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఎరువుల సరఫరా తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14, తెలంగాణ పత్రిక



జిల్లాలో పంటల సాగు కోసం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లాలో ఎరువుల సరఫరా, నిర్వహణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సాగుకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా కావలసిన అన్ని ఎరువులు ఇక్కడే నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకే విక్రయాలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల

**-సింగరేణి వ్యాప్తముగా ఎంపికైన ఉత్తమ ఉద్యోగులు అధికారులు.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 14

80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల సంధర్భముగా సింగరేణి లోని 12ఏరియాల నుండి16 మంది ఉద్యోగులనుఉత్తమఉద్యోగులు గాఎంపిక చేయడం జరిగినది. క్రమము తప్పకుండా విధులకు హాజరవుతూ, భాద్యతయుతముగా నడుచుకుంటూ, ఎటువంటి ప్రమాధాలకు గురి కాకుండా, రక్షణరక్షణ చర్యలు పాటిస్తూ, అత్యధిక ఉత్పత్తి సాధించుటకు కృషిచేసినందుకు తత్సంబంధిత ఉత్తమ సేవలను అందించినందుకు గాను ఈ 16మందిని ఉత్తమ ఉద్యోగులుగా అధికారులుగా ఎంపికచేయడం జరగినదని జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ & సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ తెలియజేశారు.

**ఉత్తమ ఉద్యోగుల వివరాలు:**

సామ కృష్ణ, ఈ.పి.ఆపరేటర్, కేటికే-ఓసిడ2, భూపాలపల్లి ఏరియా, ఆశీష్ కుమార్ సాహు, డ్రిల్ ఆపరేటర్ ఆర్జి-ఓసింపి-1, ఆర్జి-3 ఏరియా, జీడుల రాజ్ కుమార్, మల్టీ జాబ్ వర్కర్, అడ్రియాల ప్రాజెక్ట్, ఏఎల్పి ఏరియా, జి.రాజు, రామ్మార్ /షటిల్ ఆపరేటర్, వకీల్ పల్లి మైన్, ఆర్జి-2 ఏరియా, కే.సుధాకర్, రామ్మార్ /షటిల్ ఆపరేటర్, జిడికే-11 ఇంక్లయిన్, ఆర్జి-1 ఏరియా, గజ్జల రాజయ్య, కన్వేయర్ ఆపరేటర్, గోలేటి సిహెచ్పి బెల్లంపల్లి ఏరియా, ఎం.మల్లేష్, కోల్ కట్టర్, కేకే- 5 ఇంక్లయిన్, మందమర్రి ఏరియా, ఎస్.సదానందం, ఎస్డిఎల్ ఆపరేటర్, ఆర్కే-7 ఇంక్లయిన్, శ్రీరాంపుర్ ఏరియా, పి.మధుసూధన రావు, ఆసిస్టంట్ సూపరింటెండెంట్, పికేఓసిల-××, మణుగూరు ఏరియా, జి ఏ శ్రీనివాస రావు, ఫోర్మెన్, కోయగూడెం ఓసిప, ఇల్లందు ఏరియా, జక్కుల గట్టయ్య, సాంప్లింగ్ ఆసిస్టంట్, ఆర్సిహెచ్పి, కొత్తగూడెం ఏరియా, కే.శ్రీధర్, ఈపిల ఆపరేటర్, జేవిఆర్ఓసి౸ సత్తుపల్లి ఏరియా, మేరుగు రాజ్ కుమార్, సీనియర్ ఆసిస్టంట్, ఎస్టిపిపి, ఎస్టిపిపి, సిహెచ్.సూర్య నారాయణ శర్మ, పర్సనల్ ఆసిస్టంట్, ఇంటర్నల్ ఆడిట్, కార్పొరేట్. ఉత్తమ అధికారుల వివరాలు: ఏ.మనోహర్, జిఎం(సిపిడిపి), సిపిడిపి, కార్పొరేట్, ఎన్.చక్రవర్తి, జిఎం(ఎఫ్డఏ), ఫైనాన్స్ డిపార్ట్మెంట్, కార్పొరేట్, పైన తెలిపిన 16 మంది ఉద్యోగులు అధికారులు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు 15.08.2026 న ఉదయం నిర్వహించే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిది చే సన్మానించబడునని జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ & సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ తెలియజేశారు.

## తెలంగాణ ప్రాంత సినిమాలకు థియేటర్లు ఇవ్వకపోవటం చాలా దారుణం

**-సిద్దిపేట మూవీ ఆర్టిస్ట్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు బండి సుగుణ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):




అత్యంత ప్రజాదరణ ఉన్న తెలంగాణ ప్రాంత సినిమాలకు థియేటర్లు ఇవ్వకపోవటం చాలా దారుణమైన విషయమని సిద్దిపేట మూవీ ఆర్టిస్ట్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు బండి సుగుణ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీడియా సమావేశంలో సిద్దిపేట మూవీ ఆర్టిస్ట్ అండ్ టెక్నీషియస్ అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలంగాణ ప్రాంత సినిమాలు తీయాలని కోరగా ముందుకు వచ్చిన అన్నపూర్ణ స్టూడియోస్ పండ్ల బురుసు అనే సినిమాను చేసింది అన్నారు. ఈ సినిమా పూర్తిగా సిద్దిపేట జిల్లాలోని లచ్చపేట గ్రామంలో జరిగిందని తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ఫ్రీ రిలీజ్ సోను సిద్దిపేటలోని శ్రీనివాస థియేటర్లో ప్రదర్శించి అభిమానుల మన్ననలు పొందినన్నారు. అయితే ఈ సినిమాను రాష్ట్ర వ్యాప్తంగా థియేటర్లలో ప్రదర్శించడానికి డిస్ట్రిబ్యూటర్లు ఒకటై థియేటర్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా డిస్ట్రిబ్యూటర్లు పెద్ద మనసు చేసుకొని చిన్న సినిమాలకు అవకాశం కల్పించాలని..... రాష్ట్రవ్యాప్తంగా థియేటర్లు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో సిద్దిపేట మూవీ ఆర్టిస్ట్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు సుభాష్, స్వామి చరణ్, నవీన, భూమయ్య, బాలు, వినయ్, మోజేష్ పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

ఇల్లంతకుంట, ఆగస్టు 14 తెలంగాణ పత్రిక



వరకట్నం కోసం వేధింపులకు గురైన వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లంతకుంట మండలం ఆరేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన ప్రకారం ఆరేపల్లి గ్రామానికి చెందిన మరిజ సంకీర్తన, 27, బెజ్జంకి గ్రామానికి చెందిన సోమని రమేష్ ను 5 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. రమేష్ కరీంనగర్ లో ఆటో నడుపుతున్నాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో సంకీర్తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు మృతురాలి తండ్రి మరిజ యాదన్ రావు ఇచ్చిన ఫిర్యాదులో... అల్లుడు రమేష్, అత్త లచ్చవ్వ, మామ నర్సయ్య, మరదళ్లు శివ, ప్రవీణ్ లు అదనపు వరకట్నం తీసుకురావాలని తన కూతురును శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తు న్నారని ఆరోపించారు.ఫిర్యాదు మేరకు ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇల్లంత కుంట తాసిల్దార్ సురేష్ శవపంచనామా నిర్వహి ంచారు. ఈ కేసును సిరిసిల్ల డిఎస్పి కె. నాగేంద్ర చారి పర్యవేక్షిస్తున్నారు.

## ఏల్ ని నో ప్రభావం వల్ల వ్యవసాయ రంగం లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



కామారెడ్డి ,ఆగస్టు 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలోఎల్ నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు అందరూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని రైతులు పంట మార్పిడి తప్పనిసరిగా చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. శుక్రవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ఎన్ నినో నేపథ్యంలో పంట మార్పిడి, మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ గూర్చి ఆయా శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురిసాయని, ఆ నీటిని పూర్తిగా తాగునీటికి మాత్రమే ఉపయోగించనున్నట్లు తెలిపారు. సూచించిన విధంగా పంట మార్పిడి కొన్ని జిల్లాలలో ఆశించిన స్థాయిలో చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎల్ నీ నో ప్రభావం ఈనెల ఆఖరి నుండి మొదలవుతుందని, సాంప్రదాయ పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని, రైతులకు ఆదాయం తగ్గదని, ఎక్కువ ఆదాయం కూడా వచ్చే అవకాశం కూడా ఉందని తెలిపారు. కూరగాయల సాగును ప్రోత్సహించాలని, వాటికి మార్కెట్లో మంచి ధరలు లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి జిల్లాలో అత్యవసర ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని, అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆగస్టు 17 సోమవారం నుండి మండల కేంద్రంలోని ఏంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని, మండల అధికారులందరూ ఈ మండల ప్రజావాణిలో పాల్గొని వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అధికారులు గ్రామంలో సర్పంచ్, అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి వరి కాకుండా ఇతరత్ర పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు సీరియస్ పనిచేయాలని, ఎల్ నీ నో ప్రభావం ఎక్కువగా ఆగస్టు ఆఖరు వారం నుండి సెప్టెంబర్, అక్టోబర్ మాసం లో తీవ్రంగా ఉంటుందని రైతులు పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. మండల ప్రజావాణి కి సంబంధించి మండల పరిషత్ కార్యాలయాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జెడ్పి సీఈఓ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. జెడ్పిసిఈఓ చందర్, డిఎచ్ఓ జ్యోతి, డిఏఓ మోహన్ రెడ్డి, సిపిఓ రఘునందన్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబైన కలెక్టర్ కార్యాలయం

కామారెడ్డి, ఆగస్టు 14, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శనివారం స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించుటకు ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరంగా చేసింది. కార్యాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు స్వతంత్ర వేడుకలలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు పాల్గొంటారు. జిల్లా కలెక్టర్ అదన కలెక్టర్లు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొంటారు.

## కామారెడ్డిలోస్వాతంత్ర వేడుకలలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు



కామారెడ్డి ,ఆగస్టు 14, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15, 2026న కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ ఱ అభివృద్ధి సలహాదారులు వి. హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని కలెక్టర్ వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా తెలిపేలా ముఖ్య అతిథి ప్రసంగం నివేదిక తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విద్యార్థులు, యువత జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మతోన్మాద శక్తులకు ప్రజలే గోరి కడతారు... దళితుల వైపు కాంగ్రెస్ పార్టీ

- ఎమ్మెల్యే జారే



తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఆగస్టు 14)

దమ్మపేట మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు కొత్తగూడెం పాత బస్ డిపో సెంటర్ నుండి రైల్వే స్టేషన్ సెంటర్ వరకు ప్రదర్శన లో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పై బిజెపి మతోన్మాద శక్తులు ప్రదర్శించిన దళిత వివక్షతను నిరసిస్తూ నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ మరియు గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మరియు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాయకత్వం లో జరిగిన దీక్షలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ... ఉత్తరాఖండ్ లో కాంగ్రెస్ బహిరంగ సభ అనంతరం వేదికను గంగాజలాలతో శుద్ధి చేయడమంటే ఖర్గే ని మాత్రమే కాకుండా యావత్ దేశ దళిత, బహుజన, పేద బడుగు బలహీన వర్గాలను అవమానించడమేనని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని పురోగతి లోకి నడిపించడం మానేసి, కుల దురహంకారం తో అంటరానితనం తో దేశాన్ని మళ్లీ వెనక్కి తీసుకెళ్లేందుకు చూస్తున్న బిజెపి మతోన్మాద శక్తులకు త్వరలోనే దేశ ప్రజలు గోరి కట్టి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్న మోడీ ప్రభుత్వం పతనం కాక తప్పదని మండిపడ్డారు. దళిత, బడుగు బలహీన వర్గాల జాతీయ నాయకులపై నిరంతరం వివక్ష చూపుతున్న బిజెపి వైఖరిని ఖండిస్తూ కొత్తగూడెం గాంధీ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ బూత్ స్థాయి నాయకులు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు చీకటి శ్రీనివాసరావు, చిన్నశెట్టి యుగంధర్, మద్దిశెట్టి సత్య ప్రసాద్, పోదిలి జ్యోతి, కాకా రమేష్, వనమాల శ్రీనివాసరావు కాకా రమేష్, అన్నవరపు నాగేంద్రరావు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# వరి పొలాలకు సాగునీరు విడుదల చేయాలి మాజీ ఎమ్మెల్యే జూలకంటి

-నికరజలాలపై చర్చించాలి

-సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 14:(తెలంగాణ పత్రిక):-



కృష్ణానది ఎగువ కురుస్తున్న వర్షాల వల్ల శ్రీశైలం పైనున్న ప్రాజెక్టులన్నీ నిండి నాయని ఆ క్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీరు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ఖరీఫ్ పంటలగాను నీటి విడుదల విషయాలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. నవంబర్ మాసంలో నల్గొండలో జరిగిన జాతీయ రైతు సంఘం మహాసభ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో నాట్లు వేస్తున్న రైతుల దగ్గరికి వెళ్లి మహాసభలు జరుగుతున్న రైతులకు వివరించారు. రైతులు నీటి విడుదల చేయాలని కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులపై కృష్ణానది మేనేజ్మెంట్ బోర్డులో అధికారులు వివరించాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఆల్మట్టి ప్రాజెక్టులోకి నీరు చేరి 129 టీఎంసీల సామర్థ్యానికి గాను 124 టీఎంసీల నీరు వచ్చి చేరిందన్నారు. అక్కడి నుండి 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువ నున్న నారాయణపూర్ ప్రాజెక్టుకు వదులుతున్నారని తెలిపారు. 37 టీఎంసీల సామర్థ్యం కలిగిన నారాయణపూర్ నిండిందని, అక్కడి నుండి 9:30 టీఎంసీల సామర్థ్యం గల జూరాలకు 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారని చెప్పారు. జూరాల ప్రాజెక్టు నుండి 23 వేల క్యూసెక్కుల నీటిని 217 టీఎంసీల సామర్థ్యం కలిగిన శ్రీశైలం ప్రాజెక్టుకు 23 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. శ్రీశైలంలో 182 టీఎంసీలు నీరు చేరిందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జునసాగర్ కు 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని రాయలసీమకు పంపుతున్నారని తెలిపారు. డ్యాములన్నీ నిండిన తర్వాతనే సాగరకు నీటిని విడుదల చేస్తామనడం అన్యాయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం వర్షాల కోసం నీటియజ్ఞం చేయడం కంటే రావాల్సిన నీటి కోసం పోరాటం చేయకపోవడం సరికాదన్నారు. ఉన్న నీటిని కాలువలకు వదలడం వల్ల బోర్లు, బావులకు భూగర్భ జలాలు పెరుగుతాయని, దీంతో మెట్ట పంటలకు ఉపయోగపడుతుందని తెలిపారు. మిర్యాలగూడ ప్రాంతంలో వందలాది రైస్ మిల్లులు ఉన్నాయని, మిల్లులు నడవకపోతే అందులో పనిచేసే వేలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోవడమే కాక బియ్యం ధరలూ పెరుగుతాయని తెలిపారు. రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎంతవరకు అవకాశం ఉంటే అంతవరకు నీటిని వదిలి సేద్యమయ్యేలా చూడాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పూడిక బాగా పెరగడం వల్ల నీటి నిల్వ తగ్గుతుందని నిపుణులు పేర్కొంటున్నారని తెలిపారు. అందుకోసమే పూడికను తొలగించడం వల్ల సుమారు 100 టీఎంసీల నీరు రిజర్వ్ చేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు. యజ్ఞయాగాలు చేయడం వల్ల ప్రయోజనం అంతగా ఉండదని, ఉన్న నీటి ఏ విధంగా వాడుకోవాలో ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మట్టా రెడ్డి, రైతులు శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు .

# రైతు కార్మిక విద్యార్థి నిరుద్యోగుల సమస్యలను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై చిన్న చూపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 14 కరీంనగర్




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విధానాలను ప్రజలకు వివరించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 14 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన ప్రచార జాత శుక్రవారం రామడుగు మండలంలో ముగింపు తొమ్మిది రోజులపాటు నిర్వహించిన ప్రచార జాత విజయవంతమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు రాముడు మండలం గుండి రామడుగు గోపాలరావుపేటలో నిర్వహించిన ప్రచార జాతరకు మండల కార్యదర్శి ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్య వైద్యాన్ని పేదలకు అందనంత దూరం చేస్తుందని ఆరోపించారు ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మారాయని విమర్శించారు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారు మీటు ఇతర పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో కేంద్రం వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయటం సిగ్గుచేటని అన్నారు కేరళకు చెందిన సాంప్రదాయ పంచ వట్టు తో పార్లమెంటుకు వస్తే అవహేళన చేయడం దక్షిణాది రాష్ట్రాలపై వివక్షకు నిదర్శనం అన్నారు కట్టుబొట్టు ఆహారపు అలవాట్లపై ఆంక్షలు విధించడం సరికాదని పేర్కొన్నారు ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం కేంద్రం ప్రయత్నిస్తుందని రానున్న నియోజక వర్గ పునర్విభజన లో దక్షిణాది రాష్ట్రాలను అనగా తొక్కుతున్నారు అని విమర్శించడం జరిగినది సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నా ఢిల్లీలో పెద్ద ఎత్తున కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందస్వామి, జాత సమన్వయ కర్తలు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్ గూడెం లక్ష్మి నాకెళ్ల లక్ష్మారెడ్డి మండల కార్యదర్శి ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి, మాజీ మండల కార్యదర్శి గుడిసెల తిరుపతి గౌడ్, గంటే రాజేశం, భారత జాతీయ మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బీర్ల పద్మ, ప్రధాన కార్యదర్శి కొట్టే అంజలి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బామండ్ల పెల్లి యుగంధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ చారి, సిపిఐ మండల నాయకులు వేముల మల్లేశం, కనుకయ్య నాయకులు బాకం ఆంజనేయులు, రమేష్, బిర్లా స్వాతి, స్వప్న, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తా

-ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్:14ఆగస్టు(తెలంగాణ పత్రిక)





ముథోల్ నియోజకవర్గంలో ఉన్న గ్రామాలను దశలవారీ గా అభివృద్ధి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు చెప్పారు.శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఎడ్ బిడ్ తండా రూ.32 లక్షల నిధులతో జగదాంబ మాత, సేవాలాల్ ఆలయానికి భూమి పూజ, రూ.40 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవనం, మహిళ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. దీంతోపాటు ఎడ్ బిడ్ గ్రామంలో రూ.30 లక్షల తో గోదాంకు భూమి పూజ, రూ.10 లక్షల నిధులతో మహిళ సమైక్య భవనానికి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని అన్నారు. ఇప్పటివరకు ముథోల్ మండలంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇల్లు మంజూరు కాక ప్రజలు ఇబ్బందులకు గురైన మాట వాస్తవమేనన్నారు. అందరికీ ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. మహిళా సమైక్య భవనాల నిర్మాణం తో మహిళలు సమావేశాలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, అధికారులు, నాయకులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా మానవత్వం చాటిన రవి ఫౌండేషన్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)

కష్టకాలంలో కన్నీటి కుటుంబానికి అండగా నిలిచి రవి ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని గొల్లపేట్ కాలనీకి చెందిన ఆశన్న అనే ఆటో డ్రైవర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడటంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కనీసం అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక స్థోమత లేకపోవడంతో పలువురు దాతలు స్పందించి తమవంతు సాయం చేయడంతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. శుక్రవారం నిర్వహించనున్న పెద్దకర్మకు సైతం అవసరమైన నిత్యావసర వస్తువులు సమకూర్చుకునే పరిస్థితి లేదని తెలుసుకున్న రవి ఫౌండేషన్ చైర్మన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్ ఆశన్న కుటుంబాన్ని పరామర్శించారు. పెద్దకర్మ నిర్వహణకు అవసరమైన నిత్యావసర వస్తువులను అందించి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడు తూ.. కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు చేస్తున్న సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని రాబోయే రోజుల్లో రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని పెద్దకర్మకు అవసరమైన సామగ్రిని అందించిన రవికుమార్‌కు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సయ్యద్ అజరుద్దీన్, బిక్కి దినేష్ కుమార్, నిగులపు లింగన్న, జాన అఖిలేష్, కొంతం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ కుమారుడి పుట్టినరోజు నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు బహుకరణ



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 14:(తెలంగాణ పత్రిక):-

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్ అన్నారు. పట్టణంలోని యస్ యస్ పి క్యాంపు ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష - నవీన్ కుమార్ పుత్రుడు పద్మాకర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు భోజనం చేయడానికి వీలుగా 150మంది విద్యార్థులకు ప్లేట్లను బాలకృష్ణ, నవీన్ కుమారు, పద్మాకర్, చేతులమీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వైస్ చైర్ పర్సన్ శిరీష - నవీన్ కుమార్ పాఠశాల సందర్శించినప్పుడు విద్యార్థినీ విద్యార్థులు చిన్న చిన్న ప్లేట్లలో మరియు బాక్సులలో మధ్యాహ్న భోజనం తినడం చూసి వెంటనే ప్లేట్లు అందజేసినట్లయితే వారు సంతృప్తిగా భోజనం చేస్తారని గ్రహించి వారి కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ప్లేట్లు అశీదించడం అభినందించదగిన విషయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దాతలు కూడా ముందుకు రావాలని వారు కోరారు. గుడిపాటి నవీన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్, ప్రహరీ, డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరో గ్రంథాలయ ఉద్యమకర్త కస్తూరి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాష్య, ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జానయ్య, ఇందిరా, వెంకటలక్ష్మి, సిబ్బంది భూలక్ష్మి, బిబి, ఆయేషా, మదారమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గార్ల మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య







-గార్ల ప్రజల చిరకాల కోరిక బ్రిడ్జి నిర్మాణంతో తీరనుంది

-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు14):

ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని గార్ల మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు సీతంపేట, గార్ల, పెద్దకిష్టాపురం గ్రామాలలో ప్రజాప్రభుత్వంలో నిర్మిం చిన ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. అదేవిధంగా సీతంపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ అధ్వర్యంలో తడిచెత్త, పొడిచెత్త బుట్టలు ఎమ్మెల్యే చేతులమీదుగా గ్రామప్రజానికానికి పంపిణి చేశారు. పెద్దకిష్టాపురం గ్రామంలో నిర్మాణం పూర్తయిన గ్రామపంచాయితి కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పాకాల ఏటిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే కనకయ్య అధికారులతో కలిసి సందర్శించి పనులు వేగవంతంగా సాగాలని సూచించారు. అనంతరం గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరిక్షా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి ఎమ్మెల్యే ఆరాతీశారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గుమ్మడి నర్సయ్య, ఊకే అబ్బయ్య, బానోత్ హరిప్రియలు బ్రిడ్జ్ నిర్మాణం పట్టించుకోకపోవడం వలన చాలామంది ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలున్నాయని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మంత్రులు పొంగులేటి శ్రీనన్న, సీతక్క, రాజ్యసభసభ్యులు వేం నరేంద రెడ్డిలను ఒప్పించి నిర్మాణపనులు మొదలు పెట్టామని తెలియజేశారు. త్వరలోనే మంత్రి పీఎస్సార్ శంకుస్థాపన చేస్తారని ఏడాది తిరిగేలోగా ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన పేదప్రజల సొంతఇంటి కలను మంత్రి శ్రీనన్న నేతృత్వంలో సాకారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గార్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, బేగం, భూక్యా నాగేశ్వరరావు, వెంకట్రెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గంగావత్ రాంసింగ్, బానోత్ పార్వతి, హతీరామ్, బానోత్ మోతిలాల్, రాంసింగ్, వెంకట్రావు, బట్టు అనిత, బానోత్ సుశీల, బాధావత్ రమ్య, నాగార్జున, అశోక్ బాబులాల్, కోళ్లకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ నాయకులు హబీబ్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుబి



మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 14:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణానికి చెందిన మైనారిటీ నాయకులు హబీబ్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి చేయి ఫ్యాక్చర్ కావడంతో చికిత్స పొందుతూ ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హబీబ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా హబీబ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రమాదానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే వైద్యులు సూచించిన విధంగా తగిన విశ్రాంతి తీసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హబీబ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి అవసరం వచ్చినా తన సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు భాస్కర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎం.డి. ఇలియాస్ ఖాన్, ఎండి ఫహీముద్దీన్, మౌజామ్ అలీ, షేక్ మస్తాన్, హబీబ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## దమ్మపేట ఎస్ఐ రాజేష్ కుమార్‌కు ఎస్పీ ప్రశంసా పత్రం

-చైన్ స్నాచింగ్ కేసు ఛేదనలో ప్రతిభకు గుర్తింపు





తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 14

బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ కేసుల పరిష్కారంలో నిబద్ధత కనబరిచిన దమ్మపేట ఎస్ఐ బందం రాజేష్ కుమార్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకు ఎస్పీ తన కార్యాలయంలో రాజేష్ కుమార్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా కృషి చేయడం, కేసుల పరిష్కారంలో చొరవ చూపడం, నిబద్ధతతో విధులు నిర్వహించడం అభినందనీయమని ఎస్పీ కొనియాడారు. ఇదే స్ఫూర్తితో బాధ్యతాయుతంగా పనిచేసి పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ రాజేష్ కుమార్‌ను అభినందించారు. ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐకి పలువురు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తహసిల్దార్ జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక ఆగస్టు14

శంకరపట్నం మండలం కేశవపట్నం తహసిల్దార్ సురేఖ జన్మదిన వేడుకలు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి . తహసిల్దార్ జన్మదిన వేడుకల సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ రవి హాజరై కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో జీపివోలు ,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, మండల అధ్యక్షులు అరెపెల్లి ఓదెలు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భద్రయ్య , రాజ కొమురయ్య,సమ్మయ్య , మెరుగు సురేష్ ,స్వామి, దామెర అశోక్ ,కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు మొక్కులు సమర్పించిన భక్తులు



రామకృష్ణాపూర్ - తెలంగాణ పత్రిక

పట్టణంలోని ఆర్కే వన్ ఏ మార్కెట్ ఏరియాలో దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్ గౌడ్ కట్కూరి శ్రీనివాస్ బాపన్న సత్తన్న రమేష్ సుధాకర్ తిరుపతి రమణ విలాస్ పూజారి సాయినాథ్ పిల్లి సతీష్ తదితరులు పాల్గొనగా ముఖ్య అతిథులుగా క్యాతనపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సమ్మయ్య కౌన్సిలర్లు వీణవంక శ్రీనివాస్ ఆర్నే సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీ ముగ్గురికి గాయాలు



కామారెడ్డి, ఆగస్టు 14, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్–నిజామాబాద్ జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొన్నాయి. కామారెడ్డి జిల్లా రామారెడ్డి బ్రిడ్జ్ వద్ద శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి నిర్మల్ వెళ్తుండగా హైదరాబాద్ నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న కారును వెనుక నుంచి వచ్చిన మరో కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందు కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడ్డవారిని వెంటనే కామారెడ్డి జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడవి తండాకు చెందిన బాలాజీ, పారుబాయ్, ఆమె కుమారుడు రాజేష్, సారంగాపూర్‌కు చెందిన ఆశిన్, ఆయన భార్య ప్రతిభ, వారి రెండేళ్ల కుమార్తె శివాన్సీ కారులో ప్రయాణిస్తున్నారు. రామారెడ్డి బ్రిడ్జి వద్ద ముందు కారు ఆకస్మికంగా బ్రేక్ వేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కోరెం సింగిల్ విండో చైర్మన్‌గా వన్నెల మమత రమణారెడ్డి

-రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తా



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం సింగిల్ విండో చైర్మన్‌గా వన్నెల మమత రమణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత అధికారులు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌తో పాటు డైరెక్టర్ల నియామకాలు కూడా పూర్తయ్యాయి.కోరెం సింగిల్ విండో చైర్మన్‌గా వన్నెల మమత రమణారెడ్డితో పాటు డైరెక్టర్లుగా ఒగ్గు లచ్చయ్య, మూడుపు మల్లారెడ్డి, జాగిరి శోభన్‌గౌడ్, ఇమ్మెంతుల లత, అనుపట్ల శ్రీలత, జంగం పల్లవి, కుత్బాడి ఎల్లయ్య, పెద్ది అంజయ్య, గోగురి అనంతరెడ్డి, మద్దపల్లి సతీష్, కోరేపు శంకరయ్య, సాయిల్ల రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి మాట్లాడుతూ తనకు కోరెం సింగిల్ విండో చైర్మన్‌గా అవకాశం కల్పించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సులతో, ఆయన తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు.సింగిల్ విండో పరిధిలోని రైతులకు అవసరమైన సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సేవలు, రైతులకు అందే సహకారాన్ని మరింత మెరుగుపరిచేందుకు డైరెక్టర్లతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. మహిళలకు ప్రాధాన్యతనిస్తూ తనకు కోరెం సింగిల్ విండో చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని మమత రమణారెడ్డి తెలిపారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి భారీగా చేరికలు

-మజీద్ ఆధ్వర్యంలో 50 మందికి పైగా మహిళలు, యువత పార్టీలో చేరిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీగా చేరారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 50 మందికి పైగా మహిళలు, యువకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పార్టీలో చేరగా, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ మజీద్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. ఉద్యమకారులు, సింగరేణి కార్మికులు, ఆటో కార్మికులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ తరఫున పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తున్నారని తెలిపారు. నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కూడా ఉద్యమాలు నిర్వహించి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడినట్లు పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత ప్రతిపాదిస్తున్న పాంచజన్య పథకాలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరుతున్నారని మజీద్ అన్నారు. తాజాగా 50 మందికి పైగా మహిళలు, యువత పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**2029లో కవితను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం**

2029లో తెలంగాణకు కల్వకుంట్ల కవితను ముఖ్యమంత్రిని చేయడమే తెలంగాణ రక్షణ సేన పార్టీ శ్రేణుల లక్ష్యమని మజీద్ అన్నారు. కవిత ఆశయాలు, పాంచజన్య సూత్రాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని కోరారు.సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యాలుగా తీసుకుని తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని మజీద్ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మార్వాడి దేవరాజు, సయ్యద్ జావిద్, కదిరె రేణుక, లాస్య, అశోక్, బైరి రాజేష్, కొర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్‌పై వీడియో కాన్ఫరెన్స్





తానూర్:14ఆగస్టు(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పింఛన్‌దారులు ఆయా సంబంధిత కేటగిరీలో దరఖాస్తులకు ఇబ్బందు లు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ శాఖ కమిషనర్ అన్నారు. చేయూత పింఛన్ పంపిణీపై ఎంపీడీవో, ఎంపీవో, మండల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. పింఛన్‌దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారుల కు పింఛన్ దరఖాస్తు ప్రక్రియను క్షుణంగా పరిశీలించి, సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలన్నా రు.. పింఛన్‌దారుల వివరాలు, పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచిం చారు. ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయో జనాలు పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎంపీడీవో శ్రీధర్, ఎంపీఓ అమీర్ ఖాన్, మండల సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

# గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై ఫిలిప్పీన్స్ విధానాల అధ్యయనంలో

- -17 నుంచి 21 వరకు ఫిలిప్పీన్స్ పర్యటన
- -ఇద్దరు ఎమ్మెల్యేలతో సహా 11 మంది సభ్యుల బృందం
- -అధ్యయన పర్యటనలో పాల్గొనే ప్రతినిధి బృందం
- -ఫిలిప్పీన్స్ పర్యటన షెడ్యూల్‌లి
- -ఆగస్టు 17: హైదరాబాద్ నుంచి మనీలా బయలుదేరనున్న ప్రతినిధి బృందం
- -ఆగస్టు 20: (మూడో రోజు:) క్షేత్ర పర్యటన ఫీల్డ్ విజిట్
- -ఆగస్టు 21: మధ్యాహ్నం మనీలా నుంచి హైదరాబాద్‌కు ప్రతినిధి బృందం తిరుగు ప్రయాణం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీకి చెందిన 11 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఈ నెల 17 నుంచి 21 వరకు ఫిలిప్పీన్స్‌లో అధ్యయన పర్యటన చేపట్టనుంది. ఈ విషయాన్ని కమిటీ చైర్మన్, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతినిధి బృందంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొంటారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం, రక్షణ కోసం ఫిలిప్పీన్స్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు, సంస్థాగత వ్యవస్థలు, ఉత్తమ పద్ధతులు (బెస్ట్ ప్రాక్టీసెస్) ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా లోని ఇండియన్ ఎంబసీ, వివిధ వలస కార్మిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలను సందర్శిస్తారు. తెలంగాణ గల్ఫ్ ఎన్నారై పాలసీ రూపకల్పన, 'గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు' ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఈ పర్యటన చేపట్టినట్లు వారు తెలిపారు. ఆగస్టు 18: (మొదటి రోజు): మనీలా నగరంలోని హోటల్‌లో రోజంతా ఓరియంటేషన్, అధ్యయన సమావేశాలు నిర్వహిస్తారు. ఫిలిప్పీన్స్ వలస విధానం, విదేశీ ఉపాధి వ్యవస్థ, వలస కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై నిపుణులతో చర్చలు జరుపుతారు. వలస కార్మికుల కోసం పనిచేస్తున్న రెండు అంతర్జాతీయ సంస్థలు మైగ్రెంట్ ఫోరం ఇన్ ఏసియా (ఎంఎఫ్ఏ), బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యూఐ) కు చెందిన నిపుణులు వలసల గురించి ప్రతినిధి బృందానికి వివరిస్తారు. వలస కార్మికుల రక్షణ, సంక్షేమం, హక్కులు, పునరావాసం -- పునరేకీకరణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఆగస్టు 19: (రెండో రోజు): ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా లోని ఇండియన్ ఎంబసీ సహకారంతో ప్రభుత్వ సంస్థల సందర్శన, అధికారులతో సమావేశాలు ఉంటాయి. ఎంబసీ ఫస్ట్ సెక్రటరీ, కాన్సులర్ ఓ కమ్యూనిటీ అఫైర్స్ నీలేష్ రాయ్ సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారు. మనీలా లోని ఇండియన్ ఎంబసీ సందర్శన. కమిషన్ ఆఫ్ ఓవర్సీస్ ఫిలిపినో – సీఓఎఫ్ (విదేశాల్లోని ఫిలిప్పీన్స్ పౌరుల కమిషన్) సందర్శన డిపార్ట్మెంట్ ఆఫ్ మైగ్రంట్ వర్కర్స్ – డీఎండబ్ల్యూ (వలస కార్మికుల శాఖ) సందర్శన డా. బి.ఎం. వినోద్ కుమార్, చైర్మన్ మంద భీంరెడ్డి, వైస్ చైర్మన్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఓ వేములవాడ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి, మెంబర్ స్వదేశ్ పరికిపండ్ల, మెంబర్ డా. విజయ్ కొర్ర, ప్రొఫెసర్ డా. శ్రీనివాస్ జునుగురు, ప్రొఫెసర్ రవి ప్రతాప్ చావ్లా, చీఫ్ పీఆర్ఓ, సీఎం ప్రజావాణి ఆది కార్తిక్, సమన్వయ కర్త

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143